
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

పెద్దపల్లి


బుధవారం ▪ 16-8-2017



- వచ్చే ఏడాది జూన్ వరకు కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి
- ఈ ఏడాది డిసెంబర్ కల్లా మిషన్ భగీరథ పూర్తి చేస్తాం
- 443 ఆవాస ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీరు
- వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి రూ. 4 వేల ఆర్థిక సాయం
- మత్స్యకారుల సంక్షేమానికి రూ. 29.12 కోట్లు
- హరితహారం కింద 40 లక్షల మొక్కలు నాటాం
- 785 మందికి కేసీఆర్ కిట్లు పంపిణీ
- వ్యవసాయానికి 24 గంటల విద్యుత్
- స్వాతంత్ర్య వేడుకల్లో శాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి

సాగునీటి ప్రాజెక్టులకు

అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న పాతూరి సుధాకర్‌రెడ్డి

ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంగా ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగా జిల్లాలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వచ్చే ఏడాది జూన్ నెలాఖరుకల్లా పూర్తి చేస్తామని శాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకల్వల ఎస్సారెస్పీ క్యాంపులో గల పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 71వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన పెద్దపల్లి జిల్లాలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్నందుకు గర్వపడుతున్నానన్నారు. తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. మిషన్ భగీరథ మిషన్ కాకతీయ పనులు వేగంగా నడుస్తున్నాయన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

6, లోపలి పేజీల్లో



నృత్యం చేస్తున్న విద్యార్థులు



జెండాకు వందనం చేస్తున్న సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్

ప్రజలతో పోలీసుల మమేకం

- రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జెండా ఆవిష్కరించిన సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్
- రెండు జిల్లాల్లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి
- ఉత్తమ పోలీసులకు ప్రశంసాపత్రాలు

- గోదావరిఖని 3లో

లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ

- కలెక్టరేట్ 6లో

జెండా ఆవిష్కరిస్తున్న సీపీ



షటిల్ క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు

- జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న జిల్లా క్రీడాకారులు
- రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు కృషి
- జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి ఉపేందర్‌రావు



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొంటూ ప్రతిభ చాటుతున్నారని జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి పి.ఉపేందర్‌రావు అన్నారు. జిల్లాలో ఈ క్రీడకు మంచి గుర్తింపు ఉందని ఈ సంవత్సరం జిల్లాలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణకు కృషి చేస్తున్నామని,ఇటీవల జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని ఆంధ్రజ్యోతికి ఉపేందర్‌రావు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్ర: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

జ: జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చాటుతున్నారు. అసోసియేషన్ నేతృత్వంలో పలు రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించగా క్రీడాకారులు రాణిస్తున్నారు. క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వారిని మున్ముందు జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతాం. జిల్లా నుంచి ఇటీవల ఇద్దరు క్రీడాకారులు సాయి క్రీడా అకాడమికి ఎంపికయ్యారు.

ప్ర: బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయి?

జ: జాతీయ క్రీడల్లో పాల్గొన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంది. యువ క్రీడాకారులు వారి ప్రతిభతో అభివృద్ధిలోకి వస్తున్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బ్యాంకులు, రైల్వేస్, సర్వీసెస్, పోలీసు సంస్థలు ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి.

ప్ర: క్రీడాభివృద్ధికి మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

జ: జిల్లా కేంద్రంలో రెండే రెండు ఇండోర్ కోర్టులున్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఉన్న అవకాశా లను సద్వినియోగం చేసుకునేలా క్రీడాకారులకు శిక్షణను ఇస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారికి క్రీడా దుస్తులతో పాటు ప్రయాణ భత్యాలను అందిస్తున్నాం. ప్రతి సంవత్సరం వేసవిలో ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం.

ప్ర: మీ భవిష్యత్తు కార్యక్రమాలేమిటి?

జ: జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులు అనేక మంది ఉన్నారు. వారిలోని ప్రతిభను గుర్తించేందుకు గ్రామ స్థాయిలో శిక్షణ శిబిరాలతో పాటు పోటీలను నిర్వహించాం. జిల్లాలో ఒక ప్రత్యేక ఇండోర్ స్టేడియాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి క్రీడలను జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణను అందించేందుకు కోచ్‌ను క్రీడా శాఖ తరపున నియమించేందుకు కృషి చేస్తున్నాం.

ప్ర: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

జ: నేను గత 30 సంవత్సరాలుగా షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా అనేక రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా షటిల్ బ్యాడ్మింటటెన్ అసోసియేషన్ కార్యదర్శిగా గత 30 సంవత్సరాలుగా ఉంటూ జిల్లాలో ఈ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నాను. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుక వచ్చాను.

ఛాంపియన్స్‌గా నిలుస్తాం..

ఖేల్

- గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న జిల్లా ఖో-ఖో క్రీడాకారిణిలు
- 17 నుంచి రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలు
- ముమ్మర సాధనలో జిల్లా బాలికల జట్టు
- ఈ నెల 7 నుంచి సాగుతున్న శిక్షణ శిబిరం



జిల్లా సీనియర్ బాలికల ఖోఖో జట్టు

కరీంనగర్ స్పోర్ట్స్: లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని అనునిత్యం అన్వయించుకుంటూ ముందుకు పోతే ఏ రంగంలోనైనా విజయాలు వరిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టు ఆత్మవిశ్వాసాన్నే ఆలంబనగా చేసుకొని విజయం కోసం కఠోర సాధనలో పాల్గొంటోంది. జిల్లాలో మరే క్రీడకులేని ఆదరణ ఖో-ఖో క్రీడకు ఉండడంతో జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎల్ఎండీ కేంద్రీయ విద్యాలయ మైదానంలో సీనియర్ బాలికల ఖో-ఖో జిల్లా జట్టుకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రంగారెడ్డిలోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలు జరుగునున్నాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన బాలికలతో కూడిన జట్టుకు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పర్యాయాలు ఈ శిబిరాలను నిర్వహిస్తుండడంతో జిల్లా జట్టు పటిష్టంగా తయారవుతోంది. ఈ శిబిరాన్ని జిల్లా ఖో-ఖో సంఘ అడహక్ కమిటీ సభ్యుడు వై మహేందర్‌రావు పర్యవేక్షిస్తుండగా బాలికల జట్టుకు ఆర్ తిరుపతిరెడ్డి కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. శిబిరంలో పాల్గొంటున్న వివిధ ప్రాంతాల క్రీడాకారిణిలను ఆంధ్రజ్యోతి పలకరించగా వారి అభిప్రాయాలు వారి మాటల్లోనే...



ఖోఖో క్రీడలో శిక్షణ పొందుతున్న బాలికలు

సత్తా చాటుతాం :బి లిఖిత, వేంపేట



గతంలో నాలుగు సార్లు జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నాను. జిల్లా స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను చాటాం. రాష్ట్ర ఛాంపియన్స్‌గా నిలుస్తాం. శిక్షణ శిబిరం బాగుంది. అనేక మెళకువల్లో శిక్షణ తీసుకుంటున్నాం. ప్రతిరోజు మూడుసార్లు శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్నాం.

ఖో-ఖో అంటే నాకు ప్రాణం: ఎస్ అపర్ణ, నగునూరు



గ్రామీణ క్రీడ ఖో-ఖో అంటే నాకు ప్రాణం. గతంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పలు ఖో-ఖో పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల్లో ప్రతిభ చాటుతూ చదువులోను రాణిస్తున్నాను. గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి. ఈ పోటీల్లో విజేతలుగా నిలుస్తాం. జిల్లా పేరును నిలబెడతాం.

శిక్షణ ఉపయోగకరంగా ఉంది : జి నవ్య,



జిల్లా జట్టుకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంది. గతంలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులందరికీ ఆటలతోపాటు చదువు కూడా ముఖ్యమే. శిక్షణ బాగుంది. అన్ని మెళకువల్లో శిక్షణ పొందుతున్నాం. జాతీయ స్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారిణిలకు ప్రత్యేక పారితోషికాలను అందించాలి.

క్రీడాకారిణులు ప్రతిభ చాటుతున్నారు..

- ఆర్ తిరుపతిరెడ్డి, బాలికల జట్టు కోచ్



రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీల్లో జిల్లా జట్టు సత్తా చాటుతుంది. శిక్షణ శిబిరంలో ముమ్మర సాధన చేశారు. తప్పక ఫలితం దక్కుతుంది. అఫెన్సింగ్, డిఫెన్సింగ్‌లలో జట్టు పటిష్టంగా ఉంది. ఖో-ఖోలో గ్రామీణ క్రీడాకారిణిలు మంచి ప్రతిభ చాటుతున్నారు. మన జట్టు ఛాంపియన్స్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి.

జిల్లా జట్టు సమతుల్యంగా ఉంది

- ఎం ఇందు, మెట్‌పల్లి



ఈ శిక్షణ శిబిరం బాగుంది. జిల్లా జట్టు ఛేజింగ్, రన్నింగ్ రెంటిలో సమతుల్యంగా ఉంది. జట్టులో జాతీయస్థాయి క్రీడాకారిణిలుండటం మనకు శుభ పరిణామం. ఈ రాష్ట్ర పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేస్తాం. గతంలో రెండు రాష్ట్ర, ఒక జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాను. జిల్లాకు ప్రత్యేక ఖోఖో కోచ్‌ను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
- 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి

- జిల్లా పెటా సభ్యుడు డీ రమేశ్

కరీంనగర్ స్పోర్ట్స్: ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లోనే వ్యాయామ విద్యను అందిస్తున్నారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులను కూడా ఉన్నత పాఠశాలలకే మంజూరు చేస్తున్నారు. దీంతో చిన్నతనంలో వ్యాయామ విద్య, ఆటలకు విద్యార్థులు దూరమవుతున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు, చిన్న తనంలో విద్యార్థులను శరీరకంగా, మానసికంగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రాథమిక స్థాయి నుంచే వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టాలి. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పాఠశాల స్థాయిలో ఆటలకు అవసరమైన నిధులను ప్రభుత్వం అందించాలి. అప్పుడే విద్యార్థులు, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనగలుగుతారు. క్రీ డా మైదానాలు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా క్రీడా మైదానాలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లోని ఇతర ఉపాధ్యాయులకు ఇస్తున్నట్లుగా వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు సంవత్సరానికి రెండు పర్యాయాలు ఓరియెంటేషన్ శిక్షణను అందించాలి.



ఉద్యోగి వాయిస్

ప్రజలతో పోలీసుల మమేకం

● కమిషనరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
● జెండావిష్కరించిన సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్


పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ

గోదావరిఖని: పోలీసులు ప్రజలతో మమేకం కావడమే లక్ష్యమని, పోలీస్ స్టేషన్ అంటే ప్రజలకు భయం పోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్‌దుగ్గల్ పిలుపునిచ్చారు. మంగళవారం పోలీస్ కమిషరేట్‌లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం శాంతికపోతాలను, బెలూన్లను వదిలిపోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ రామగుండం కమిషరేట్ ఏర్పడిన తరువాత పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని, పోలీసింగ్‌ను పటిష్ఠపరిచి శాంతిభద్రతల విషయం లో రాజీపడడం లేదన్నారు. జనమైత్రి పోలీస్‌తో గ్రామస్థాయిలో ఏమి జరుగుతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందన్నా రు. పునర్జన్మ, పునరావాస కార్యక్రమాలతో మానసికంగా రోడ్ల వెంట తిరిగే వారిని ఆదరించి మామూలు స్థితికి తీసుకురావడం జరుగుతుందన్నారు. షీటీమ్ గస్తీని పెంచడం జరిగిందని, హైదరాబాద్ తరహా పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఇప్పటికే కొంత మందికి శిక్షణ ఇచ్చినట్టు, రెండు జిల్లాల్లో పది మోడల్ పోలీస్ స్టేషన్లు ఎంపిక చేసి వాటిలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్టు చెప్పారు. పోలీస్ సిబ్బంది విధినిర్వహణలో బిజీగా ఉంటారని, వారు కుటుంబ సభ్యులతో గడపడానికి పుట్టిన, పెళ్లి రోజున వారికి సెలవును మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ ప్రవీణ్ కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయసారధి, వన్‌టౌన్ సీఐ జగ్గి కృష్ణ, రామగుండం సీఐ వాసుదేవరావు పాల్గొన్నారు.

ఉత్తమ పోలీసులకు ప్రశంసాపత్రాలు

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసులకు సీపీ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ విజయసారధి, వన్‌టౌన్ సీఐ కృష్ణ, టుటౌన్ సీఐ చల్లా దేవారెడ్డి, రామగుండం సీఐ వాసుదేవరావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సీఐ మహేష్, మంథని సీఐ నటేష్, వన్‌టౌన్ ఎస్‌ఐలు మహేందర్, దేవయ్య, శ్రీనివాస్‌రావు, రమేష్‌బాబు, రాజమొగిలి, డీ రాజిరెడ్డి, రవి ప్రసాద్, శ్రీనివాస్, సమ్మయ్య, జీవన్, ఆర్ఎస్‌ఐలు అంజన్న, శ్రీనివాస్, పీఆర్‌ఓ ప్రవీణ్, అరుణ, కానిస్టేబుళ్లు, ఏఎస్‌ఐలు ఉన్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ గజ్జి కృష్ణ, కానిస్టేబుల్ సదానందం

మిస్ ఆసియాలో మాధురికి తృతీయ స్థానం



జ్యోతినగర్ : మిస్ ఆసియా పోటీలో ఎన్టీపీసీకి చెందిన చిగురు మాధురి మూడో స్థానం సాధించింది. బ్యాంకాక్(థాయ్‌లాండ్)లో సోమవారం జరిగిన పోటీలో ఆసియా ఖండంలోని 20కిపైగా దేశాల నుంచి పాల్గొన్న ఈ పోటీలో దేశం తరుపున ప్రాతినిధ్యం వహించిన మాధురి సెకెండ్ రన్నరప్‌గా నిలిచింది. ఇటీవలే మిస్ ఇండియాలో బెస్ట్ పర్సనాలిటీగా, ఈవెంట్‌లో మూడో స్థానంలో మాధురి నిలిచిన విషయం తెల్సిందే. మిస్ ఆసియాలో సెకెండ్ రన్నర్‌గా నిలవడం ద్వారా త్వరలో జరిగి మిస్ వరల్డ్ పోటీలకు మాధురి ఎంపికైంది.

సీతంపేటలో జాతీయజెండాకు అవమానం

ముత్తారం: మండలంలోని సీతంపేటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ కూడలిలో అధికార పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండాను మధ్యలో కట్టి వదిలేశారు. ఈ విషయమై మండలంలో చర్చించుకుంటున్నారు.



తల్లికి దహనసంస్కారాలు నిర్వహించిన కూతురు

● రోడ్డు ప్రమాదంలో తండ్రి అనారోగ్యంతో తల్లి మృతి ● ఒంటరైన కూతురు

ధర్మారం: రోడ్డు ప్రమాదం ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందగా ఆ బాధ తట్టుకోలేక తల్లి అనారోగ్యానికి గురైంది. తల్లికి మెరుగైన వైద్యం అందించాలని కూతురు ఆరాట పడింది. బంధువులు, గ్రామస్థుల వద్ద అప్పుచేసి ఆసుపత్రిలో చేర్పించింది. వైద్యం కోసం లక్షలు ఖర్చు చేసినా తల్లి ప్రాణం దక్కలేదు.. తండ్రి తల్లి మృతి చెందడంతో ఉన్న ఒక్క కూతురు అనాథగా మారింది. ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మి-చంద్రయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పదేళ్ల వయస్సులో ఒక కుమార్తె బావిలో పడి మృతి చెందింది. 2001లో కటికెనపల్లి ఎంపీటీసీగా లక్ష్మి ఎన్నికైంది. అయితే కొంత కాలం నుంచి చంద్రయ్య ట్రాలీ ఆటో కొనుక్కొని ధర్మారంలో ఉంటున్నాడు. గత నెల 13న కరీంనగర్ మండలం నగునూర్ వద్ద కారు ఢీకొన్న ప్రమాదంలో చంద్రయ్యకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. భర్త మృతి చెందాడని భార్య లక్ష్మి అనారోగ్యానికి గురైంది. లక్ష్మిని ఈనెల 3న కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు ఊపిరితిత్తుల్లో నీరు చేరిందని అక్కడి వైద్యులు నిర్ధారించారు. కూతురు ధనలక్ష్మి కరీంనగర్‌లో ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. సుమారు రూ. 4లక్షల వరకు అప్పు చేసి తల్లి వైద్యం చేయించింది. మంగళవారం చికిత్స పొందుతు లక్ష్మి మృతి చెందింది. తల్లి లక్ష్మికి కూతురు ధనలక్ష్మి దహనసంస్కారాలు నిర్వహించింది.


తల్లి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కూతురు

విషాహారం తిని గొర్రెల మృతి


మృతి చెందిన గొర్రెలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బంధంపల్లి వద్ద విషాహారం తిని గొర్రెలు మృత్యువాతపడ్డాయి. రాగినేడు అనుబంధ గ్రామం కుర్మపల్లికి చెందిన గొర్ల యజమాని కడార్ల లక్ష్మయ్య, రాజమణిలు మంగళవారం ఉదయం గొర్లు మేపుతూ బంధంపల్లికి వచ్చారు. బీడు భూముల్లో మేస్తుండగా ఒక్కొక్క గొర్రె అస్వస్థతకు గురై చనిపోయాయి.లక్ష్మయ్య పరిస్థితి గమనించి తక్కళ్ళపెల్లికి చెందిన పశువుల ఆస్పత్రి కాంపౌండర్‌కు, పెద్దపల్లి పశువైద్యునికి సమాచారం ఇచ్చారు. పొలాల్లో చీడ పురుగులు ఆశించికుండా వేసిన థిమ్మెట గుళికలు తిని గొర్లు చనిపోతున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. జూన్‌లో ఎన్‌సీడీసీ సబ్సిడీ రుణం కింద రెండు లక్షల డెబ్బది వేల రూపాయలతో 65 గొర్లు కొనుగోలు చేశామన్నారు. మందలో వందకు పైగా గొర్రెలు ఉండగా 20 వరకు మృతిచెందాయి. అన్ని గొర్రెలకు కలిసి 30 వేలు ఇన్స్‌రెన్సు చెల్లించానని, అది ఏడాది కాలమే చెల్లుతుం దని పేర్కొన్నారు. తమను అధికారులు ఆదుకోవాలని లక్ష్మయ్య, రాజమణిలు వేడుకుంటున్నారు.

జెనరిక్ మందుల షాపు ప్రారంభం

జ్యోతినగర్ : రామగుండం ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన జెనరిక్ మందుల దుకాణం మంగళవారం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి జన ఔషధి పథకం కింద ఎన్టీపీసీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన జెనరిక్ మెడికల్ దుకాణాన్ని ఎన్టీపీసీ ఈడీ దిలీప్‌కుమార్ దూబే ప్రారంభించారు.



జెనరిక్ మందుల షాపును ప్రారంభిస్తున్న ఈడీ



పరేడ్ నిర్వహిస్తున్న సీఐఎస్‌ఎఫ్ జవానులు



జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంవీఐ ఫారూఖ్



జెండా ఆవిష్కరిస్తున్న మేయర్ లక్ష్మినారాయణ



జెండావందనం చేస్తున్న బీ థర్మల్ ఎస్‌ఈ విజేందర్

రెపరెపలాడిన జాతీయ జెండా

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు
- జెండా ఎగురవేసిన అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

జ్యోతినగర్ : 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని మంగళవారం జ్యోతినగర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రామగుండం సీఐ వాసుదేవరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎన్టీపీసీ టీఎఈఎస్‌లోని రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ ఉమర్ ఫారూక్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పీటీఎస్‌లోని గుర్తింపు సంఘం కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు సీహెచ్.ఉపేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మల్కాపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు ఎం.రహీం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆరో డివిజన్ కృష్ణానగర్‌లో కార్పొరేటర్ నడిపెల్లి అభిషేక్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ కొంకటి లక్ష్మినారాయణ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. మేడిపల్లి సెంటరులో జరిగిన కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చెప్యాల రామారావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విశ్వభారతి పాఠశాలలో కరస్పాండెంట్ యాదగిరిగౌడ్, ఖాజిపల్లి పాఠశాలలో హెచ్‌ఎం సబ్బని తిరుపతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సోమవారం కాలనీవాసులు ఘనంగా జరుపుకున్నారు. టౌటూన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ దేవారెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ జాతీయ జండాను ఆవిష్కరించగా మారెల్లి రాజిరెడ్డి, దామోదర్‌రావు, కేశవులు పాల్గొన్నారు. డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్ తెలంగాణ చౌరస్తా, షిర్కే చౌరస్తాలో, 39 వ డివిజన్ కార్పొరేటర్ రవినాయక్ మారేడుపాక, పోతనకాలనీ, రాజీవ్‌నగర్‌తండాల్లో, పట్టణాధ్యక్షుడు స్టాలిన్‌గౌడ్ అల్లూరు ప్రభుత్వ పాఠశాల, 41 వడివిజన్ కార్పొరేటర్ కిషన్‌రెడ్డి షిర్కేలో, 43వడివిజన్ కార్పొరేటర్ మారెల్లి సుశీలా రాజిరెడ్డి అల్లూరు ప్రభుత్వాసుపత్రిలో జండాలను ఎగురవేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బల్మూరి వనిత న్యూమారేడుపాకలో, పట్టణాధ్యక్షుడు భూమయ్య సంతోష్‌నగర్‌లో జాతీయపతాకాలని ఆవిష్కరించారు.

వెంకట్రావుపల్లెలో సర్పంచ్ సదానందం జాతీయపతాకాన్ని ఎగురవేయగా ఎంపీటీసీ, వార్డు సభ్యులు, గ్రామస్థులు పా ల్గొన్నారు.

యూనియన్ల ఆధ్వర్యంలో...

టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐలిశ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, శంకర్‌నాయక్, రవీందర్, చంద్రయ్యలతోపా లు అన్ని గనుల పిట్‌కార్యదర్శులు పాల్గొన్నారు. హెచ్‌ఎంఎస్ కార్యాలయంలో దశరథం జెండా ఆవిష్కరించగా దశరథంగౌడ్ జండా ఎగురవేయగా ప్రతాప్‌రావు, గోపాల్‌రెడ్డి, రామయ్య, అన్ని గనుల పిట్‌కార్యదర్శులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ కార్యాలయంలో ఎల్ ప్రకాష్ జండా ఎగురవేయగా అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్, కొండ్ర సత్యనారాయణ, రామస్వామిలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. టీఎన్‌టీయూసీ కార్యాలయంలో డివిజన్ ఉపాధ్యక్షుడు సలిగంటి రాములు జండాఎగురవేయగా కార్యకర్తలు పాల్గొన్నారు. బీఎంఎస్ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు జండాని ఎగురవేశారు.

అంతర్గాం: పట్టణంలోని టీఎస్ జెన్‌కో కేంద్ర కార్మిక సంఘాల కార్యాలయా ముందు ఎస్‌సీ విజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ కార్యాలయంపై ఎంపీపీ ఆడెపు రాజేశం, ఎంపీడీఓ సంజీవరావు, రామగుండం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రవీందర్, తహసిల్దార్ శ్రీనివాస్, 1వ డివిజన్‌లో కార్పొరేటర్ బద్రి రజితరాజు, 2వ డివిజన్‌లో మహ్మద్ నస్రీమ్, 50వ డివిజన్‌లో సుల్తానాహైమద్‌బాబు, 49వ డివిజన్‌లో కోదాటి ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతపై వివరించారు. మేడిపల్లి సింగిల్‌విండో కార్యాలయంపై చైర్మన్ కట్కూరి శ్రీధర్‌రెడ్డి, మసీదు చౌరస్తాలో బీజేపీ నాయకుడు కౌశిక హరి, రైల్వే స్టేషన్ ఏరియాలో టీడీపీ నాయకులు కన్నూరి సతీష్‌కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అబ్దుల్ నజ్మీ, అబ్దుల్ తఖీ, జహంగీర్, సలీమ్, కృష్ణమూర్తి, మాతంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.

హౌజింగ్ బోర్డు కాలనీలో...

హౌసింగ్ బోర్డు కాలనీలో రామగుండం కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో జాతీయ జెండాను ఆవిష్కరించి భవన నిర్మాణానికి సహకరిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 1, 2వ డివిజన్ల కార్పొరేటర్లు మహ్మద్ నస్రీమ్ బేగం, బద్రి రజితరాజు, రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కార్పొరేషన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు డీ బాలరాజు, ఈదునూరి పోచం, హరిప్రసాద్, టీఆర్‌ఎస్ నాయకులు భరత్, పెద్దంపేట శంకర్ పాల్గొన్నారు.

అంతర్గాంలో...

అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంపై తహసిల్దార్ హనుమంతరావు అంతర్గాం చౌరస్తాలో టీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి, ముర్మూర్‌లో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కొదురుపాక పవన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పూదరి సత్తెయ్యగౌడ్, వైసీపీ అధ్యక్షుడు గోవర్ధనశాస్త్రి మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రమోద్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. న్యూమొగల్ పహాడ్, కుందనపల్లి, అక్బర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి జెండాను ఆవిష్కరించారు.

'టీఎస్‌టీపీపీతో విద్యుత్ కష్టాలు ఉండవు'

జ్యోతినగర్ : ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్‌టీపీపీ) వల్ల రాష్ట్రానికి విద్యుత్ కష్టాలుండవని రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ దూబే పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీపీసీ స్టేడియంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడకలలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. 2600 మెగావాట్ల రామగుండం ప్రాజెక్టు దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్నదని, ఈ ప్రాజెక్టు దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ అవసరాలను ఘననీయంగా తీరుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన 99 మంది ఉద్యోగులు, అధికారులకు ప్రశంసా పత్రాలను ఈడీ దూబే అందజేశారు. అలాగే మేధా ప్రతియోగితాలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో జీఎంలు రవీంద్ర, జైన్, బాబ్జి, మాథ్యూ వర్గిస్, గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్‌కుమార్, ఉపేందర్, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామగుండం సీఐకి ప్రశంసా పత్రం

జ్యోతినగర్ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రామగుండం సీఐ వాసుదేవరావుకు ప్రశం సాపత్రం లభించింది. పోలీసు విధి నిర్వహణలో సమర్థవంతంగా పని చేసినందుకు సీఐ వాసుదేవరావుకు గుర్తింపు లభించింది. స్వాతంత్రం దినోత్సవ వేడుకలలో సీపీ దుగ్గల్ సీఐ వాసుదేవరావుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



జెండా ఎగురవేస్తున్న డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్



విద్యార్థులకు నోటుబుక్కులు అందిస్తున్న నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మారెల్లి సుశీల



ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ వాసుదేవరావు



రామగుండంలో జెండావందనం చేస్తున్న మేయర్



జెండావందనం చేస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి





ఎన్టీపీసీ స్టేడియంలో విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు

ఆంధ్రజ్యోతి
4★
మంథని
బుధవారం 16 ఆగస్టు 2017
మంథని । ముత్తారం । కమాన్‌పూర్ । రామగిరి

18న సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

మంథని: స్థానిక పాత పెట్రోల్ పంపు చౌరస్తాలో ఏర్పాటు చేసిన సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఈనెల 18న ఎమ్మెల్యే పుట్ట మధు ఆవిష్కరిస్తారని తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాచీడి సత్యనారాయణగౌడ్ మంగళవారం తెలిపారు. పాపన్న విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే పుట్ట మధు, సర్పంచ్ పుట్ట శైలజలు సహకారం అందించారని తెలిపారు. అధిక సంఖ్యలో గౌడ కులస్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీపీ ఏగోళపు కమలశంకర్‌గౌడ్, మాచీడి సత్యనారాయణగౌడ్‌లు కోరారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ

మంథని రూరల్: మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతి పరిధిలోని చిల్లపల్లి ప్రభుత్వ విద్యార్థులకు శ్రీధర్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసినట్లు యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ జాఫర్ తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన దుబ్బపల్లి, బెస్తపల్లి, సిరిపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతును అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సారయ్య, రాజేందర్, సంతోష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్‌లు ఉన్నారు.

మానసిక వికలాంగులకు స్వీట్ల పంపిణీ



స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మంథని రూరల్: స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని బీసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో మంగళవారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేసినట్లు మండల అధ్యక్షుడు పార్వతి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మడి భాస్కర్, ప్రవీణ్, ప్రకాశ్, కవిత, మాధవి, రజిత, కల్పన పాల్గొన్నారు.

తట్టు, రుబెల్ల టీకాలు వేయించాలి

కమాన్‌పూర్ : తట్టు, రుబెల్ల టీకాలను 15 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు వేయించాలని వైద్యాధికారి డాక్టర్ రజిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీకాలను ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 25వరకు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలతోపాటు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో వేస్తారని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మరుగుదొడ్ల చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న సర్పంచ్

కమాన్‌పూర్ : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా కమాన్‌పూర్ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు మచ్చ అనసూర్య, కందుల లత, బుర్ర లక్ష్మిరాజం, కొండపర్తి భూలక్ష్మి, గట్టు సదాశివ్, సుంచుమల్లేష్‌లకు ఒక్కొక్కరికి రూపాయలు 12వేలు బిల్లులు మంజూరుకాగా మంగళవారం సర్పంచ్ కొంతం సత్యనారాయణ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఖలీమోద్దీన్, వార్డుసభ్యుడు భూంపెల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎంపీపీ, భారీ జాతీయ జెండాతో విద్యార్థుల ఊరేగింపు



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీవో పద్మయ్య



మంథనిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని: డివిజన్‌లో 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మందాట వీధిలో ఎమ్మెల్యే పుట్ట మధు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో బైరం పద్మయ్య, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ పుట్ట శైజల, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఏగోలపు కమలశంకర్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధాకర్, పీఏసీఎస్‌లో ఎక్కేటి అనంతరెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఆర్ఎస్ రాజకీయ పార్టీల నేతలు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, మంథని సత్యం, బోయిని నారాయణ, ఆకుల రాజబాబు, ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధు మాట్లాడుతూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్థానిక పెంజేరుకట్ట హనుమాన్ ఆలయ ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధుడు రాపెల్లి కిష్టయ్యను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు శశిభూషన్‌కాచే, కొండపాక సత్యప్రకాస్, లింగం శంకర్, గడ్డం సతీష్‌గౌడ్, నాపెల్లి రమేష్, పార్వతీ కిరణ్, మాడిశెట్టి ప్రతాప్, ఆలయ నిర్వాహకులు లోకె రాధాకృష్ణ, మనోహర్, రాధాకిషన్, టెక్కెగారి కిట్టన్న, మోహన్, రామడుగు మారుతి, రమేష్, మారుపాక ప్రసాద్‌లు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

కమాన్‌పూర్‌లో...

కమాన్‌పూర్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమణి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇనగంటి ప్రేమలత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మధుసూదన్‌రావ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంతం సత్యనారాయణ, నాయీబ్రాహ్మణసేవాసమితి ఆధ్వర్యంలో మంథని రఘు, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు బండ సాయి శంకర్ , గౌడసంఘం ఆధ్వర్యంలో గట్టు సది, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈవో సంపత్ రావ్‌తోపాటు బస్టాండ్‌లో అన్ని పార్టీల మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, రవి, ఇరుగురాల పోచం, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మట్టనర్సయ్య జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగరేవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు.

రామగిరి...

మంథని(రామగిరి) : రామగిరి మండలంలోని 71వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉమాశంకర్, బేగంపేట్‌లో ఏఈ హరీష్, పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ రత్నం, ఐఎన్‌టీయుసీ, టీబీజీకేఎస్, హెచ్ఎమ్ఎస్, సీఐటీయు, ఏఐటీయుసీ కార్యాలయాలపై రవీందర్‌రెడ్డి, రఘువీరారెడ్డి, కొమ్ము మధునయ్య, కొంరయ్య, వై.విరావులు జాతీయా జెండాలను ఆవిష్కరించారు. కల్వచర్ల, రత్నాపూర్, నాగేపల్లి, బేగంపేట్, పన్నూర్, రామయ్యపల్లి, రాజాపూర్, లద్నాపూర్, ఆదివారంపేట్ గ్రామాల్లో సర్పంచ్‌లు జెండాలను ఆవిష్కరించారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు.

ముత్తారంలో...

ముత్తారం: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామగ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా పండుగను మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తె చంద్రమౌళి, తహసీల్దార్ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చుంచు రమేష్, ఆసుపత్రిలో హెచ్ఈవో శశికళ, మచ్చుపేటలో జెడ్పిటీసీ చొప్పరి సంపత్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మీ, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం పద్మ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మధుసుదన్‌రావు, కస్తూర్బాలో ఎస్ఓ కమల, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల్లో ప్రాధానోపాధ్యా యులు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాలలో ఎంపీడీవో విజయ్‌కు మార్, ఏపీవో దయామని, టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.





కమాన్‌పూర్ బస్టాండ్ వద్ద జెండా ఎగురవేస్తున్న నాయకులు, ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో

ఆకట్టుకున్న ఎన్టీపీసీ శకటం

జ్యోతినగర్ : జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర వేడుకలలో ఏర్పాటు చేసిన రామగుండం ఎన్టీపీసీ శకటం ఆకట్టుకుంది. రామగుండం ఎన్టీపీసీతోపాటు దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రాజెక్టులు, చరిత్రను తెలియజేస్తూ ప్రత్యేక వాహనాన్ని వేడుకలలో ఏర్పాటు చేశారు. అలాగే ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నెలకొల్పుతున్న తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్టీపీపీ) విశేషాలను ఈ శకటంలో పొందుపర్చారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న బీజేపీ నగర అధ్యక్షుడు అమరేందర్‌రావు



జెండావందనం చేస్తున్న మేయర్, కార్పొరేటర్లు, అధికారులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి అరుణ

జెండా ఊంఛా రహే హమారా..

● ఘనంగా వాడవాడన స్వాతంత్ర్య దినోత్సవం



జెండావందనం చేస్తున్న కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ స్వామి, నాయకులు



ఎఫ్‌సీఐలో జెండావందనం చేస్తున్న అధికారులు, నాయకులు, కార్మికులు



శాలపల్లిలో జెండా ఆవిష్కరణ చేస్తున్న యువజన సంఘాల నాయకుడు

కళ్యాణ్‌నగర్/లక్ష్మీనగర్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వాడవాడన మువ్వన్నెల జెండా రెపరెపలాడింది... స్థానిక ప్రధాన చౌరస్తా, విఠల్‌నగర్, తిలక్‌నగర్, లక్ష్మీనగర్, చంద్రబాబుకాలనీ, జీఎం కాలనీ, ఫైవింక్లయిన్ కాలనీల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో టీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజు, ఫ్లోర్ లీడర్ ఎన్ మారుతి, కార్పొరేటర్లు చుక్కల శ్రీనివాస్, పాముకుంట్ల లలితభాస్కర్, కుంట సాయి, మేకల శారదసమ్మయ్య, నాయిని భాగ్యలక్ష్మిశంకర్, దాసరి ఉమాదేవి, సాంబమూర్తి, వనం శివానందం, స్టాలిన్‌గౌడ్, అభిషేక్‌రావు, కత్తెరమల్ల సుజాత, బద్రి రజితరాజు, నస్రీమ్‌బేగం మహ్మద్, నాయకులు పెద్దంపేట శంకర్, విజయారెడ్డి, పార్ధసారధి, శ్రీను, హరీష్, వినయ్ పాల్గొన్నారు.

శివాజీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణను టీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గుంపుల ఓదెలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, మేరుగు నరేష్, చల్లగురుగుల మొగిలి, కోట రవి, పాతిపెల్లి ఎల్లయ్య, నీరటి శ్రీనివాస్, మంచికట్ల బిక్షపతి, ఎండీ అజీం, అనీల్‌యాదవ్, హమీద్ పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పార్టీ నగర అధ్యక్షుడు బల్మూరి అమరేందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బల్మూరి వనిత, నాయకులు జనగామ నర్సయ్య, క్యాతం వెంకటరమన, మామిడి రాజేష్, దిగుట్ల లింగయ్య పాల్గొన్నారు. గణేష్ ఆటో ట్రాలీ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, వంగ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి రవి, ఉప్పులేటి పర్వతాలు, బుర్హాన్, వెంకటేష్ పాల్గొన్నారు. రామగుండం కార్పొరేషన్ ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ సోమారపు అరుణ్‌కుమార్ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీ మొయిన్, కాసిపేట ధర్మేందర్, మర్రి ప్రకాష్‌రెడ్డి, బొమ్మక రాజలింగం, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు. తిరుమల్‌నగర్ రామన్‌వారది వద్ద బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ముఖ్య అతిగా హాజరై జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో మడికొండ శ్రీనివాస్, రవి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఐలయ్య, నాగ మల్లయ్య, శేషాద్రి, వీరేశం, రాజేశం పాల్గొన్నారు. మనో చైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో శిశు, మాత సంక్షేమ కో ఆర్డినేటర్ మూల విజయారెడ్డి జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమార్ పాల్గొన్నారు. విఙ్ఞరాజ ఆటో డ్రైవర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో సోమారపు అరుణ్‌కుమార్ జెండావిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కడార్ల శ్రీధర్, సారయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తోకల మల్లయ్య, జలీల్ పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జీఎం కాలనీలోని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో నిర్వహించినవేడుకల్లో జాగృతి యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ హైదర్ ఎజాజ్, జిల్లా అధికార ప్రతినిధి అందె సదానందం ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భట్టాచార్య, కంది శ్రీనివాస్, విజేందర్‌రెడ్డి, బూర్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫైవింక్లయిన్ గోడౌన్ వద్ద ఏఐటీయూసీ నాయకుడు మడ్డి ఎల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేకల పోషం, గంగారపు రవి పాల్గొన్నారు. ఆధరణ నిస్సాహయ ఆశ్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ జాలి రాజమణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రహ్మత్ పాసా, మద్దెల దినేష్, ఈవీ లక్ష్మి పాల్గొన్నారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో సింగరేణి డిపెండెంట్ యువసేన వ్యవస్థాపకుడు రాజేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సదానందం, వినోద్,పాషా, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, బొంకూరి మధు పాల్గొన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని ఆటో ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్ అడ్డాలో యూనియన్ అధ్యక్షుడు గోపు ఐలయ్యయాదవ్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, రాజేష్,పోషం, రాజు పాల్గొన్నారు. రామగుండం వాతావరణశాఖ కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆఫీసర్ ఇన్‌చార్జి కే దామోదర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీ మల్లికార్జునరెడ్డి, ఎం గోవింద రాజు పాల్గొన్నారు.

కోల్‌సిటీ: పాలకవర్గం చేపడుతున్న అభివృద్ధి పనులతో రామగుండం కార్పొషన్ ప్రగతిపథంలో పయనిస్తుందని రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలోని మువ్వన్నెల జెండాను మేయర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కమిషనర్ జాన్‌శామ్‌సన్, కార్పొరేటర్లు బద్రి రజిత, కత్తెరమల్ల సుజాత, వనం శివానందం, పీచర శ్రీనివాస్, జాలి రాజమణి, నాయిని భాగ్యలక్ష్మి, బొమ్మక శైలజ, మేకల శారద, చుక్కల శ్రీనివాస్, దాసరి ఉమాదేవి, కొలని కవిత, కొలిపాక సుజాత, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, తస్నీమ్ భాను, జంగపల్లి సరోజన, ఈఈ మహేందర్, డీఈఈ మాధవి, భాస్కర్, మేనేజర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ శంకర్‌రావు, శానిటరీ సూపర్‌వైజర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

న్యాయస్థానాల్లో

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని జిల్లా 6వ అదనపు న్యాయస్థానం, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కోర్టు ఆవరణల్లో జూనియర్ సివిల్ ప్రిన్సిపల్ జడ్జి ఎం అరుణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు మేడ చక్రపాణి, సంజయ్‌కుమార్, లీగల్ సెల్ అథారిటీ సభ్యురాలు వహీద, న్యాయవాదులు గోపాల్‌రెడ్డి, పూర్మ శ్రీనివాస్, పంగ శంకర్, శైలజ, అనురాధ, సుధామోహన్, జవ్వాజి శ్రీనివాస్, తౌటం సతీష్, పెట్టెం శ్రీనివాస్, రంగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఖని'లో ఉచిత వైద్య శిబిరం

కళ్యాణ్‌నగర్: శాప్ మాజీ చైర్మన్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ జన్మదినం సందర్భంగా మంగళవారం మక్కాన్‌సింగ్ యువసేన ఆధ్వర్యంలో చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మ్యాక్స్ క్యూర్ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా అధ్యక్షుడు నెలకంటి రాము, వైద్యులు యాదగిరి, కిరణ్ కుమార్, కోట రవికుమార్ పాల్గొన్నారు. అదే విధంగా జీఎం కాలనీలోని అమ్మపరివార్ అనాథ ఆశ్రమంలో అనుమ సత్యనారాయణ ఆధ్వర్యంలో మక్కాన్‌సింగ్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫక్రూద్దీన్, పోషం, సంజీవ్‌రెడ్డి, అజీముద్దీన్ పాల్గొన్నారు.

రాదండి శ్రీనివాస్, రాకేష్, కోట కుమార్, నవీన్, వెంకటేశ్ పాల్గొన్నారు. 15వ డివిజన్ అశోక్‌నగర్‌లో తెలంగాణ సేవా సమితి ఆశ్రమంలో దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో మక్కాన్‌సింగ్ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫక్రూద్దీన్, మేకల పోషం, కనుకుంట్ల శోక్, నాజీముద్దీన్, సాయికృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఆర్‌జీ-1 జీఎంకు హరితమిత్ర అవార్డు

గోదావరిఖని: హరితహారం కార్యక్రమంలో అందరిని భాగస్వామ్యం చేసి 5లక్షల మొక్కల నాటిన ఆర్‌జీ-1 జీఎంకు విజయపాల్‌రెడ్డికి హరితమిత్ర అవార్డు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డును మంగళవారం గోల్కొండ కోటలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా జీఎం విజయపాల్‌రెడ్డి అందుకున్నారు. గత ఏడాది హరితహారంలో జిల్లాలోని అందరిని భాగస్వామ్యం చేసి సింగరేణి మొక్కలు నాటింది.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

జూలపల్లి : ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మౌలిక సౌకర్యాలను కల్పించేందుకు తనవంతుగా కృషి చేయనున్నట్లు విండో చైర్మన్, నల్ల నర్సింహారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల బస్‌షెల్టర్ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. మంగళవారం బస్‌షెల్టర్ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, ప్రిన్సిపాల్ మురళీధర్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ కాట రవిందర్, ఉపసర్పంచ్ అంజయ్య, పల్లె రాములుగౌడ్, కంకణా జ్యోతి బసు, రాజలింగం, తొగరి శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం





జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, సుల్తానాబాద్‌లో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి తిరుపతి, ఎలిగేడులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

పెద్దపల్లి రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దిగ్రామా గ్రామాన జెండా పండుగ ఉత్సవాలను కన్నుల విందుగా జరుపుకున్నారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు, ప్రభుత్వ ఆస్పత్రులు, వివిధ కార్యాలయాలతో పాటు ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు, కుల సంఘాల భవనాలల్లో మూడు రంగుల జెండాను ఎగురువేసి జాతీయ గీతాన్ని ఆలకించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, కుల సంఘాల్లో ఆసంఘం పెద్దలు, ఆస్పత్రుల్లో డాక్టర్లు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. చీకురాయి సర్పంచ్ బండారి రామ్మూర్తి మహాత్మగాంధీ విగ్రహానికి అభిషేకం చేసి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్ : . సుల్తానాబాద్ కోర్టులో జడ్జి బోయ తిరుపతి, నెహ్రూ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, గ్రామపంచాయతీలో సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్, పాతజెండా వద్ద ఉపసర్పంచ్ అల్లెంకి శ్రీనివాస్, పట్టణంలో పలుచోట్ల జడ్పీటీసీ ఊట్ల రమ, మండల పరిషత్‌లో ఎంపీపీ పారుపెల్లి రాజేశ్వరి, ఎంపీటీసీలు పల్లా సురేష్, సూరశ్యాంలు, సింగిల్‌విండోలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజిత, చెరువరోడ్డులో వైస్‌ఎంపీపీ ముత్యం సునితరమేష్, రిక్రియేషన్ క్లబ్‌లో ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, రామేశ్వర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ, ఏఈడీ కార్యాలయాల్లో శ్రీనివాస్, వెంకటనారాయణ, పీఆర్ ఆఫీసులో డీఈ బాబు, టీఆర్ఎస్ ఆఫీస్‌లో అధ్యక్షుడు బాలాజీరావు, టాటామాజిక్ వాహనాల ఓనర్ల సంఘం వద్ద అధ్యక్షుడు మహ్మద్‌రఫీ, ముస్లీం మైనారిటీ కార్యాలయంలో హకీం, అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరెపల్లి జితేందర్, రాహుల్ తదితరులు జెండా ఎగురవేశారు.

ఓదెలలో..

ఓదెల: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గట్టు రమాదేవి, ఎంఆర్‌సీలో ఎంఈఓ లింగయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ నాగార్జున, మల్లన్న ఆలయంలో ఈఓ మారుతి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ రవికుమార్, ఎస్సారెస్పీ కార్యాలయంలో డీఈ నాగభూషణరావు, వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం లతామంగేశ్వరి, ఆసుపత్రిలో డాక్టర్ దీప్తి, కాంగ్రెస్ కార్యాలయంలో బోడకుంట నరేష్, బ్యాంకుల్లో మేనేజర్లు, మాజీ ఎంపీపీ గంట రాములు, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు. కాగా తహసీల్దార్ కార్యాలంలో మహాత్మాగాంధీ చిత్రపటం వద్ద ముట్టించిన అగర్‌బత్తీలు ఫొటో మీద పడడంతో ఫొటో కొంత మేరకు అంటుకున్నది.

ఎలిగేడులో...

ఎలిగేడు : మండల కేంద్రంతోపాటు పలు గ్రామలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల మండల పరిషత్‌లో ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మిదుర్గయ్య, తహసీల్దార్ నాగరాజమ్మ, వ్యవసాయ కార్యాయంలో ఏఓ డేవిడ్‌రాజు, ఎస్‌బీహెచ్, తెలంగాణ బ్యాంకుల్లో అనంత్‌నాగ్ కిషోర్, ప్రవీణ్ కుమార్, ఎంఆర్‌సీలో ఎంఈఓ కవిత, ధూళికట్ట, ఎలిగేడు, సుల్తాన్‌పూర్ హైస్కూళ్లలో దామోదర్, సుదర్శనం, కవిత, సబ్‌స్టేషన్‌లో వెంకట్‌నారాయణ, పోస్టాఫీసు, పశువైద్యశాలలో సురేష్, విండోలో నరహరిసుధాకర్‌రెడ్డి, గండు సంజీవ్, ఆయా గ్రామాల్లో సర్పంచులు మండిగ రాజనర్సు, పెద్దిఅనిత, చిగుర్ల లావణ్య, రాసూరి దేవపాల, మందల సంగీత, పూరెళ్ల వెంకటయ్య, ఒద్ది ప్రసాద్‌రావు, శ్యాంసుందర్‌రావు, పర్శరాములుగౌడ్, అంగన్‌వాడీ టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కాల్వశ్రీరాంపూర్‌లో...

కాల్వశ్రీరాపూర్ : ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, కులసంఘాలు, యువజన సంఘాలు, ఆటో యూనియన్, హమాలీసంఘాలు తదితర సంఘాలతోపాటు ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకులు, ఎంపీపీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయం, సింగిల్‌విండో కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, విద్యుత్ కార్యాలయం, ఎస్సీ హాస్టల్, ఎంఈఓ కార్యాలయం, ఐకేపీ, పోలీస్‌స్టేషన్, గ్రంథాలయం తదితర కార్యాలయాల ఎదుట మంగళవారం జాతీయ పతాకం ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, జడ్పీటీసీ లంక సదయ్య, వంగళ తిరుపతిరెడ్డి, జిన్న రాంచంద్రారెడ్డి, కొనకటి మల్లారెడ్డి, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, బంగారు లావణ్య, తహసీల్దార్ రాంమోహన్, ఎంపీడీఓ పోలు సురేష్, ఏపీఎం పద్మ, ఎంఈఓ కుమారస్వామి, డాక్టరు శ్రీనివాస్‌రాజు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శంకరయ్య, విద్యుత్ ఏఈ తిరుపతి, ఎస్ఐ ఉమాసాగర్, బ్యాంకు మేనేజర్ శ్యాం, ఆర్ఐ ధనలక్ష్మి, వార్డుమెంబర్లు, గ్రామకార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా జెండా వందనం సందర్భంగా విద్యుత్ సిబ్బంది ఏఈ తిరుపతి ఆధ్వర్యంలో ఏక రూప డ్రెస్‌లతో ర్యాలీ నిర్వహించారు. మల్యాల గ్రామపరిధిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ దుస్తులను క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ ఇనుగంటి వెంకటేశ్వర్‌రావు అందజేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ విద్యార్థులకు ఆడెపు రాజు, ఎలబాక ఫణికుమార్ ప్లేట్లు, ఎర్త్‌ఫౌండేషన్ అందజేసిన టై, బెల్ట్, బ్యాడ్జీలను ఆ పాఠశాల హెచ్‌ఎం సమ్మయ్య విద్యార్థులకు అందజేశారు.

జూలపల్లిలో..

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పల్లె అంజమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పద్మావతి, వ్యవసాయ మార్కెట్‌లో చైర్మన్ పాటకుల అనిల్, విండో కార్యాలయంలో చైర్మన్ నల్ల మనోహర్‌రెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామపంచాయతీల్లో సర్పంచులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, పార్టీ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, మార్కెట్ వైస్‌చైర్మన్ కంది చొక్కా రెడ్డి, ఎంఈఓ గంగాధర్ రెడ్డి, ఏఎస్ఐ భాగ్య, డాక్టర్ సత్యనారాయణ, లక్ష్మిప్రసన్న, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కెవై ప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బాబురావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాక మల్లీశ్వరీ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కొత్త నర్సింహం, పశువైద్యాశాలలో వైద్యాధికారి రఘుపతిరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో సాయిశాంతకుమార్, ఎమ్మార్సీలో ఎంఈవో ఛాయాదేవి జాతీయ పతాకాలను ఎగరవేశారు. ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈఈ తిరుపతి, గ్రామపంచాతీ కార్యాలయంలో సర్పంచ్ నార నర్సమ్మ, టీఆర్ఎస్ ఆధ్వర్యంలో తుమ్మల రాంబాబు, బీజేపీ ఆధ్వర్యంలో తిరుపతిగౌడ్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవుల శ్రీనివాస్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైర్మన్ ఎల్లారెడ్డి జెండా ఎగురవేసి వందనం స్వీకరించారు.

బూట్లు వేసుకుని జెండా ఎత్తి అవమాన పరిచిన తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.





ఓదెలలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ధర్మారంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాంబాబు, కాల్వశ్రీరాంపూర్‌లో విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న హెచ్‌ఎం

చెక్కు అందజేత

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మడిపల్లి గ్రామపరిధిలోని అంకంపల్లికి చెందిన నాంసాని రాజమ్మకు మంగళవారం సింగిల్‌విండో చైర్మన్ వంగళ తిరుపతిరెడ్డి క్రాఫ్ ఇన్సురెన్స్ లక్ష రూపాయల చెక్కు అందజేశారు. డీసీసీబీలో సాంసాని రాజయ్య క్రాఫ్ లోన్ తీసుకొని ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా ఇన్స్‌రెన్స్ సొమ్మును మృతుని భార్యంకు అందజేసినట్లు తిరుపతిరెడ్డి తెలిపారు. బ్యాంకు మేనేజర్ శ్యాం, ఏఎంసీ చైర్మన్ జిన్నరాంచంద్రారెడ్డి, సీఈఓ కోలేటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

ఓదెల :మండల కేంద్రంలో హరితహారంలో భాగంగా మంగళవారం ఎంపీపీ గట్టు రమాదేవి, సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించుకోవడానికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, ఎంపీటీసీ బోడకుంట శంకర్, అల్లం సతీష్, ఎండి సర్వర్, చెరుకు రాజు, బోడకుంట స్వామి, గట్టు శ్రీనివాస్, నాగపూరి రవికుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్: నీలకంఠ చెరువు శిఖం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ రాంమోహన్‌కు మంగళవారం సర్పంచ్ మాదాసి సతీష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చెరువు శిఖం ఆక్రమణపై ఇటీవల కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామన్నారు. కలెక్టర్ స్పందించి విచారణ చేయమని తహసీల్దార్‌ను ఆదేశిస్తూ వినతిపత్రంపై రాసినట్లు పేర్కొన్నారు. త్వరలో నీలకంఠ చెరువు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోనున్నట్లు తహసిల్దార్ పేర్కొన్నారన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంపీటీసీలు బంగారు లావణ్య, పొట్యాల మొండ్య, వార్డుమెంబర్ శ్యాం తదితరులు ఉన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

సుల్తానాబాద్: శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని సుల్తానాబాద్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కలిశారు. ఈ మేరకు వారు ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. శ్మశాన వాటిక లేకపోవడం వలన తీవ్ర అసౌకర్యం, ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రభుత్వపరంగా కొంత స్థలం కేటాయించాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి రాంమూర్తి, నగునూరి అశోక్, అల్లెంకి సత్తన్న, సిరిపురం రమేష్, పల్లా కిషన్, ఎంపీటీసీ పల్లా సురేష్, ఉపసర్పంచ్ అల్లెంకి శ్రీనివాస్, ఏఈ వెంకటనారాయణ, భాస్కర్,ప్రసాద్, వైకుంఠం, చకిలం సత్తన్న, పల్లా సంతోష్, రాజేశం వాసు, పల్లా శ్రీరాములు, శ్రీధర్, అయిత రమేష్, నాగభూషణం, రామిడి రవీందర్,మారుతి, శంకర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగించాలి

ఎలిగేడు: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించేందుకు దరఖాస్తుల గడువు పొడగించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కవ్వంపల్లి బాపయ్య, మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తాండ్ర అంజి, ఎంఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోసిక శంకర్, మండల ఎస్సీ కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు కవ్వంపల్లి రాజేశం విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రోజులు సెలవులు ఉన్నందున సంబంధిత కులం, ఆదాయం, నివాసం ధృవీకరణ పత్రాలు అందలేదని మరొక వారం రోజులు గడువు పెంచి ఎస్సీలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు న్యాతరి పోచయ్య, జల్లి రమేష్, బాసంపల్లి రాజేశం, తాండ్ర రాము, ఆసంపల్లి శంకర్, రవి పాల్గొన్నారు.

ఎల్లమ్మతల్లికి బోనాలు

ఓదెల: మండలంలోని కొమిరలో మంగళవారం ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామ దేవతల ప్రతిష్టాపనలో భాగంగా జలాభిషేకం, పోచమ్మకు బోనాలు సమర్పించగా ప్రస్తుతం ఎల్లమ్మ బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. బుధవారం భూలక్ష్మి ప్రతిష్టించిన అనంతరం గ్రామ దిగ్బంధనలో ఊరికొలుపు ఉత్సవాలు ముగిస్తాయి. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాగు నీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంగా ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది, అందులో భాగంగా జిల్లాలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వచ్చే ఏడాది జూన్ నెలా ఖరుకల్లా పూర్తి చేస్తామని శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకల్వల ఎస్సారెస్పీ క్యాంపులో గల పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 71వ స్వాతంత్ర్య దినం వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన పెద్దపల్లి జిల్లాలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్నందుకు చాలా గర్వపడుతున్నానని అన్నారు. తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. 2018 నాటికి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద జిల్లాలోని 443 ఆవాస ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. పైపులైన్ పనులు చకచకా సాగుతున్నాయని, 190 కోట్లతో చేపట్టిన ఇంట్రా విలేజ్ పనులు డిసెంబర్ కల్లా పూర్తవుతాయన్నారు. చెరువులను అభివృద్ధి పరిచి గ్రామాలను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన మిషన్ కాకతీయ పథకం కింద జిల్లాలో మొదటి 50.5 కోట్లతో 120 చెరువుల పనులు చేపట్టామన్నారు. రెండో విడత కింద 798 కోట్లతో 235 చెరువుల పనులు చేపట్టి 97 చెరువుల పనులు పూర్తి చేశామని, మూడో విడత కింద 104 చెరువు పనులకు నిధులు మంజూరు కాగా పనులు నడుస్తున్నాయన్నారు. ప్రతి ఎకరాకు సాగు నీటిని అందించేందుకు చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో 1248.27 కోట్లతో సుందిళ్ల బ్యారేజీ పనులు, 1737.56 కోట్లతో గోలివాడ పంప్‌హౌస్, 1669.23 కోట్లతో అన్నారం పంప్‌హౌస్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఇవి వచ్చే ఏడాది జూన్ కల్లా పూర్తవుతాయని అన్నారు. గడిచిన రబీ సీజన్‌లో ఎస్సారెస్పీ డి-83, డి-86 కాలువల కింద లక్షా 15 వేల ఎకరాలకు సాగు నీటిని అందించామన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా 4.4 కోట్లతో 36,640 మరుగుదొడ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 15 వేలు పూర్తి చేశామన్నారు. గడిచిన రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో రైతులు 3,85,110 మెట్రిక్ టన్నుల వరి దిగుబడులు సాధించారని తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో రుణ మాఫీ కింద 77,281 మంది రైతులకు 385 కోట్లు రుణ మాఫీ చేశామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం ఈ ఏడాది జిల్లాకు 7 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. రైతు సమగ్ర సర్వే ద్వారా 1,01,725 మంది రైతుల వివరాలు సేకరించామన్నారు. వచ్చే ఏడాది నుంచి ఒక్కో పంటకు ఎకరానికి 4 వేల చొప్పున 8 వేల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 382.27 కోట్ల విలువైన 2.53 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఈ ఏడాది జిల్లాలో 1043 హెక్టార్లలో బిందు, తుంపర సేద్యానికి 9.21 కోట్ల సబ్సిడీ సొమ్మును కేటాయించిందన్నారు. హరిత పందిర్లకు 75 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. గొల్ల, కుర్మలకు 75 శాతం సబ్సిడీపై ఈ ఏడాది 10,556 మందికి గొర్రెలను అందించనున్నామని, ఇప్పటి వరకు 473 మందికి గొర్రెలు పంపిణీ చేశామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం జిల్లాకు 29.12 కోట్లు నిధులు కేటాయించిందని, అన్ని చెరువుల్లో కోటి 14 లక్షల చేప పిల్లలను పోయనున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తున్నామని, గర్భిణుల కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం కింద ఇప్పటి వరకు 785 మందికి కిట్లు ఇచ్చామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే వారికి వాయిదాల పద్ధతిలో 12 నుంచి 13 వేల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు.



వందనం స్వీకరిస్తున్న పాతూరి సుధాకర్ రెడ్డి

వ్యవసాయానికి 51.15 కోట్లు వెచ్చించి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. లోవొల్టేజీ నివారణకు 307 అదనపు డీటీలు ఏర్పాటు చేశామని, జిల్లాకు 13 సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయని, లూజులైన్లను సవరిస్తున్నామన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో 925.34 కోట్ల పెట్టుబడితో 90 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామన్నారు. వీటి ద్వారా 828 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణకు హరితహారంలో భాగంగా జిల్లాలో ఈ ఏడాది 77.5 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటి వరకు 40 లక్షల మొక్కలు నాటామని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇప్పటి వరకు జిల్లాకు 3675 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేసిందని, 1107 మందికి ఇళ్లు మంజూరు చేశామని, 92 ఇళ్ల నిర్మాణాలు ఆరంభించామన్నారు. జిల్లాలోని 2,12,427 కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేసి ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనాలు పెడుతున్నామన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఈ ఏడాది 36.65 లక్షల పనిదినాలు కల్పించేందుకు 120 కోట్లతో అంచనాలు రూపొందించామని అన్నారు. 35 గ్రామపంచాయతీ భవనాలకు 4.5కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ఈ యేడాది 9625 స్వశక్తి సంఘాలకు 210 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటి వరకు 604 సంఘాలకు 21.69 కోట్ల రుణాలు ఇప్పించామని తెలిపారు. 1996 మంది ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. అలాగే 83,351 మందికి పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని పది గ్రామ పంచాయతీల్లో పల్లె సమగ్ర సేవా కేంద్రాలు కొనసాగుతున్నాయని, వీటి ద్వారా 6.41 కోట్ల లావాదేవీలు జరిగాయని పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద జీవనోపాధుల కింద 103 ఎస్సీ కుటుంబాలకు 71.50 లక్షలు పంపిణీ చేశామన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 163.12 కోట్లతో 1147 అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రోడ్డు భవనాల శాఖ ద్వారా మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి 130 కిలోమీటర్ల మేరకు విస్తరణ పనులు పూర్తి చేశామని, 8 హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. పెద్దపల్లి పట్టణం చుట్టూ 12 గ్రామాలను కలుపుతూ 30 కిలోమీటర్ల మేరకు రింగు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. కలెక్టర్ నిధుల నుంచి 42 అత్యవసర పనులు చేపట్టామన్నారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద జిల్లాకు 5.5 కోట్లు మంజూరు కాగా, వాటితో బస్సు స్టేషన్ల మరమ్మతులు, నివాసాల నుంచి హైటెన్షన్ ఫ్రీక్వేన్సీ వైర్లను తొలగిస్తున్నామన్నారు. పెద్దపల్లి నగరపంచాయతీని మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపామని ఆరు జంక్షన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. గనులు, భూగర్భ శాఖ ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న శ్యాండ్ టాక్సీ ద్వారా 7.78కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. విద్యాప్రమాణాల మెరుగు దలకు అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ యేడాది జిల్లాకు మూడు కస్తూర్బా పాఠశాలలు, ఒకటి అర్బన్ రెసిడేన్షియల్ స్కూల్, మూడు బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్, ఒక మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆరంభించామని తెలిపారు. జిల్లాలోని 9574 మంది విద్యార్థులకు 9.80కోట్ల ఉపకార వేతనాలు, ట్యూషన్ ఫీజులు మంజూరు చేశామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ కింద 1160మంది లబ్ధిదారులకు 6.6 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. సుల్తానాబాద్‌లో 1.60 కోట్లతో మినీ స్టేడియం, రామగుండం 2.65 కోట్లతో మినీ స్టేడియం పనులకు టెండర్లు పిలువాల్సి ఉందన్నారు. జిల్లాలో సాదాబైమానా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి మోటేషన్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో గుడుంబాను నిరోధించి 148 కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. రామగుండం నగర అభివృద్ధికోసం ప్రతియేటా వంద కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని, అమృత్ పథకం కింద కేంద్రం 89.60 కోట్ల నిధులను విడుదల చేసిందన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్నారు. బసంత్‌నగర్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణం, జిల్లా కేంద్రంలో 500 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించగా స్వతంత్ర్య సమరయోధులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డి, డీసీపీ విజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఏసీపీ సింధూశర్మ, నగర పంచాయతీ చైర్మన్ ఎలువాక రాజయ్య, ఐసీడీసీఎస్ రెండు జిల్లాల కోఆర్డినేటర్ మూల విజయారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్, రామగుండం జడ్పీటీసీ కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండాల రెపరెపలు



జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి టౌన్ : 71వ స్వాతంత్ర్యం దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఎక్కడా చూసినా మువ్వన్నెల జెండాల రెపరెపలే దర్శనమిచ్చాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, అసోసియేషన్లు, కుల సంఘాలు, హామాలి సంఘాలు, ప్రధాన కూడళ్లు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలతో పాటు తదితర స్థలాల్లో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలకించి కన్నుల విందుగా జెండా పండుగను జరుపుకున్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జిల్లా టీఆర్ఎస్ కార్యాలయంలో, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, బిజేపి జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బుషనవేన రమేష్‌గౌడ్, పీసీసీ సభ్యుడు ఈర్ల కొమురయ్య, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అశోక్‌కుమార్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏసీపీ సింధూశర్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనుపమరావు, కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జీ రాజేందర్, మండల పరిషత్ కార్యాలంలో ఎంపీడీవో సత్యనారాయణ, రిక్రీయేషన్‌క్లబ్‌లో ఆర్‌డీఓ అశోక్‌కుమార్, నగరపంచాయతీ కార్యాలయం, జెండా చౌరస్తాలో చైర్మెన్ ఎలువాక రాజయ్య, మార్కెట్ హామాలి సంఘం ఆధ్వర్యంలో ఉప్పు రాజు, స్టేషన్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో కొంతం శ్రీనివాస్‌రెడ్డి, మసీద్ చౌరస్తాలో బొడ్డుపెల్లి శ్రీనివాస్ జాతీయపథకాలను ఆవిష్కరించారు. జెండాకు సెల్యూట్ కొడుతూ జనగనమన గేయాన్ని పాడారు. ఆటల పోటీలు నిర్వహించిన పాఠశాలల్లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఏబీవీపీ, నవయువత, ముస్లిల ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కోలా ప్రశాంత్, నూగిళ్ల మల్లయ్య, అక్కపాక తిరుపతి, బండ శ్రీనివాస్‌గౌడ్, మంథెన నర్సింగ్, బండారి సునీల్‌గౌడ్, బుషనవేన సురేష్‌గౌడ్, సంజీవ్‌రెడ్డి, పిన్నింటి రాజు, పల్లె సదానందం, కాంత్రి, అభినవ్, కోట రామిరెడ్డి, ఫహీం, మహ్మద్ సయీద్, ఫక్కుద్దీన్, పోరండ్ల పరమేశ్వర్, పుట్ట కుమార్, పురుషోత్తం, బీమనపెల్లి సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ అశోక్‌కుమార్

అలరించిన శకటాల ప్రదర్శన

కలెక్టరేట్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖల సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. జిల్లా శాఖాధికారులు, తమ సిబ్బందితో శకటాల వెంట నడుస్తూ, తమ తమ శాఖలతో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కూర్పుతో తయారు చేసి శకటాలు అతిథులను ఆకట్టుకున్నాయి.


ఆస్తులు పంపిణీ..

పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్య అతిథి శాసనమండలి చీఫ్‌విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి పరిశీలించి పలు శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖతో జిల్లాలోని చైతన్య జ్యోతి మహిళా సమాఖ్యకు రూ.16 కోట్ల బ్యాంకు లింకేజీ రుణం, జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ద్వారా పదివేల రూపాయలు అందించారు. బంటు రాజకు ఒక వీల్ చెర్, నలభైవేల రూపాయల విలువగల రెండు లాప్‌టాప్‌లు ఇద్దరు అంధులకు అందించారు. అనంతరం మెప్మా వారిచే ధనుశ్రీ, రామగుండంలోని 19 మహిళా సంఘాలకు కోటి పదిలక్షల రుణం చెక్కును అందజేశారు.



వ్యవసాయ శాఖ శకటాన్ని పరిశీలిస్తున్న సుధాకర్‌రెడ్డి

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	87.00	93.00
విత్‌స్కిన్	139.00	141.00
స్కిన్‌లెస్	166.00	171.00
బోన్‌లెస్	302.00	320.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గంగాధర: గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామ సమీపంలో సోమవారం రాత్రి నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని 40 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మరణించాడని ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి నడిచి వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడని ఎస్సై తెలిపారు. మరణించిన వ్యక్తి గడ్డం పెంచుకుని బక్కగా ఉన్నట్టు ఎస్సై వివరించారు. కేసు నమోదు చేసుకుని శవాన్ని జగిత్యాల మార్చిలో భద్రపరిచినట్టు, మృతదేహాన్ని గుర్తించిన వ్యక్తులు గంగాధర ఠాణాలో సంప్రదించాలని ఆయన సూచించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లిటౌన్: మంథని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మంగళవారం తెల్లవారుజామున రైలు కింద పడి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని బంధంపల్లికి చెందిన చొప్పరి రమేష్ (30) కుటుంబకలహాలతో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే జీఆర్పీ దివాకర్‌రావు తెలిపారు. భార్య రజిత ఉపాధిహామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తుంది. రమేష్ కొంత కాలం కూలి నాలి పని చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనున్నట్లు దివాకర్‌రావు తెలిపారు.

వెలిచాల వద్ద రోడ్డు ప్రమాదం

● ఒకరి మృతి ● మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

రామడుగు: రామడుగు మండలం వెలిచాల శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మొదుంపల్లి చంద్రయ్య దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ నరేష్‌రెడ్డి కథనం ప్రకారం రామడుగు వెలిచాల గ్రామానికి చెందిన మొదుంపల్లి చంద్రయ్య (52), మోదంపల్లి శంకర్ (35) కరీంనగర్‌లో కూలీ పనులు ముగించుకొని రాత్రి ఇంటికి బైక్ (కోత్తబండి)పై వస్తున్నారు. కరీంనగర్‌కు చెందిన కోల మహేష్ (30) కారు (నెం ఏపీ 36 డీవీ, 0912)తో వెలిచాలనుంచి కరీంనగర్ వెళ్తూ గ్రామ శివారులో బైక్‌ను, రోడ్డుపై నడుచుకుంటు వెళుతున్న వెలిచాలకు చెందిన ఉప్పు సుధాకర్ (35)ను ఢీ కొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న శంకర్, చంద్రయ్యతోపాటు ఉప్పు సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చంద్రయ్య మృతి చెందాడు. మృతుడి భార్య భూదమ్మ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకల్లో అపశ్రుతి

● విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

జగిత్యాల టౌన్: జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. మంగళవారం పట్టణంలోని నటరాజ్ థియేటర్ ఎదుట శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. వేడుకల్లో కామెంటర్‌గా వ్యవహరిస్తున్న పట్టణానికి చెందిన ఆరుముళ్ల శ్రీనివాస్ (35)కు ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.

దాబా, బెల్టుషాపులపై పోలీసుల దాడులు

సుల్తానాబాద్: మండలంలోని కాట్నపల్లిలో రాజీవ్‌రహదారి పక్కనే వున్న దాబాలో అక్రమంగా మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తుండటంతో మంగళవారం పోలీసులు దాడులు చేశారు. దాబాలో మద్యం నిల్వలు దొరికాయి. మద్యం తాగుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాట్నపల్లి గ్రామంలో ఒక బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇంటిలో కూడా పోలీసులు దాడులు చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ముత్తారం సర్పంచ్‌పై ఎలుగుబంట్ల దాడి

శంకరపట్నం: మండలంలోని ముత్తారం గ్రామ సర్పంచ్ పంజాల రాజయ్యగౌడ్‌పై మంగళవారం రాత్రి ఏడు గంటలకు రెండు ఎలుగుబంట్లు దాడికి యత్నించాయి. రాజయ్యగౌడ్ ముత్తారం గ్రామం నుంచి కేశవపట్నంకు ద్విచక్రవాహనంపై వస్తుండగా మక్తా గ్రామ సమీపంలోని రెండు గుట్టల మధ్యలో ఈ ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాజయ్య ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆకస్మాతుగా ఎలుగుబంట్లు తారసపడి దాడికి యత్నించాయి. దీంతో సర్పంచ్ కంగుతిని ద్విచక్రవాహనాన్ని నెమ్మది చేస్తూ కేకలు వేశాడు. దీంతో ఎలుగుబంట్లు సమీపంలోని గుట్టల్లోకి పారిపోయాయి. సర్పంచ్ రాజయ్య ఎలుగుబంట్ల ప్రమాదం నుంచి తప్పించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు రైతుల మృతి

జగిత్యాల జిల్లాలో మంగళవారం విద్యుదాఘాతంతో ఇద్దరు రైతులు మృతి చెందారు.. పొలానికి కరెంటు పెటట్టడానికి వెళ్లి ఒకరు మృతి చెందగా, పొలం దున్నుతుండగా వైరు పడి మరొకరు బలయ్యారు..



విద్యుదాఘాతంతో మృతిచెందిన గంగమల్లయ్య, దేవయ్య

కోరుట్లరూరల్: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గనవేని గంగమల్లయ్య (60) అనే రైతు మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. గంగమల్లయ్య తనకున్న రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు వేశాడు.

మంగళవారం ఉదయం పంటకు నీరు పెట్టి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. విద్యుత్ మోటర్ వద్ద మరమ్మతు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మధ్యాహ్నం అవుతున్నా గంగమల్లయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లిచూసేసరికి మృతి చెంది ఉన్నాడు. భార్య భూమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ కృష్ణకుమార్ తెలిపారు.

● శనివారంపేటలో...

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం రాంసాగర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన శనివారంపేటకు చెందిన గాజుల దేవయ్య (58) అనె రైతు మంగళవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు దేవయ్య పొలంలో ట్రాక్టర్‌తో దున్నిస్తుతుండగా కరెంట్ స్తంభం నుంచి మోటార్ వరకు అమర్చి ఉన్న సర్వీస్ వైర్ తెగిపోయి పొలంలో పడిపోయింది. ఆ వైరును దేవయ్య కర్రతో తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

తమ్ముడిని హత్య చేసిన యువకుడి అరెస్టు



సంజీవ్ అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జమ్మికుంట: సొంత తమ్ముడిని గొడ్డలితో నరికి చంపిన అన్నను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. జమ్మికుంట పరిధిలోని హనుమండ్లపల్లికి చెందిన మాడిశెట్టి భిక్షపతి-భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు సంజీవ్, మధు ఉన్నారు. తల్లి ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి భిక్షపతి ఎఫ్‌సీఐలో హమాలీగా పని చేస్తుంటాడు. పెద్ద కొడుకు సంజీవ్ తండ్రి చేసే పనిలో ఆసరాగా నిలుస్తాడు. చిన్న కొడుకు మధు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. నిత్యం డబ్బుల కోసం తండ్రి, అన్నను వేధింపులకు గురి చేసేవాడు. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి తమ్ముడు మధు డబ్బులు కావాలంటూ అన్న సంజీవ్‌పై చేయి చేసుకున్నాడు. బయటికి వెళ్లిన సంజీవ్ తిరిగి రాత్రి ఇంటికి చేరుకున్నాడు. మధుపై గొడ్డలితో దాడి చేసేందుకు యత్నించగా, సంజీవ్ అతన్ని తోసేసి అదే గొడ్డలితో దాడి చేశాడు. దీంతో తీవ్ర రక్తస్రావం అయి మధు అక్కడికక్కడే మృతి చెందాడు. సంజీవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలం పూసాల గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన యువకుడు, కరీంనగర్ సమీపంలోని ఒక గ్రామానికి చెందిన యువతీ కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్నారు. ఇద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరు కలిసి రెండు రోజుల క్రితం తమతమ ఇళ్లనుంచి వెళ్లిపోయారు. పెద్దలు ఏమైనా చేస్తారనే భయంతో ఈ ప్రేమజంట మంగళవారం రాత్రి సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించింది. విషయం తెలుసుకున్న యువతీ, యువకుల బంధువులు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఇరువర్గాలకు చెందిన పెద్దమనుషులు పోలీస్‌లు ప్రేమజంటతో సంప్రదింపులు జరుపుతున్నారు. పోలీసులు ఆ జంటకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

తంగళ్లపల్లి ఎస్‌ఐని మందలించిన మంత్రి కేటీఆర్

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ఏస్‌ఐ వెంకటకృష్ణని మంత్రి కేటీఆర్ మందలించారు. తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు మంగళవారం మంత్రి కేటీఆర్ రాగా స్థానిక యువకులు ఏస్‌ఐ దురుసు ప్రవర్తన గురించి పిర్యాదు చేశారు. దీంతో మంత్రి అక్కడే ఉన్న ఏస్‌ఐని పద్ధతి మార్చుకోవాలని మందలించారు. కష్టం చేసుకునే పేదవారిపై జరిమానాలు విధించేలప్పుడు స్థితి గతులను చూడాలని సూచించారు. నియోజక వర్గ ప్రజలు ఏళ్లుగా కష్టాలను ఎదుర్కోని ఇప్పుడుప్పుడే వెలుగులు నింపుకుంటున్న క్రమంలో పోలీస్ చర్యలతో విఘాతం తలెత్తే అవకాశం ఉంది అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.

ద్విచక్ర వాహనం దహనం

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గ్రామానికి చెందిన గోపాల్‌రావుకు చెందిన ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. తన ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దహనం అయ్యిందని పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇండియన్ పోలీస్ మెడల్స్ అందుకున్న పోలీసు అధికారులు



ముఖ్యమంత్రి నుంచి పతకాలు అందుకుంటున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌గౌడ్, ఫైర్ ఆఫీసర్ మల్లయ్య

కరీంనగర్ క్రైం: కరీంనగర్ రూరల్ ఏసీపీ పుష్ప తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్‌గౌడ్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్స్‌ను అందుకున్నారు. సమర్థవంతమైన సేవలందించినందుకు గాను రూరల్ ఏసీపీ తిరుపతి, ఏసీబీ డీఎస్పీ టి సుదర్శన్ గౌడ్ ఈ మెడల్స్‌కు ఎంపికయ్యారు. 2009లో డీఎస్పీగా పదోన్నతి పొందిన తిరుపతి పోలీసు శాఖకు అందించిన సమర్థవంతమైనసేవలకుగాను ఇప్పటి వరకు 25 ప్రశంసా పత్రాలు, 140 జీఎస్‌సీలు, నగదు రివార్డులు 80, మూడు కమెండేషన్లు, 1998లో సేవా పతకం, 2001లో ముఖ్యమంత్రి శౌర్య పతకం, 2004లో గ్యాలంటరీ అవార్డు, 2013లో ఉత్తమ సేవా పతకం, 2015లో యాంత్రిక్ సురక్షా సేవా పతకాలను అందుకున్నారు. 2012 నుంచి ఏసీబీ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న టి సుదర్శన్‌గౌడ్ విధినిర్వహణలో సమర్థవంతమైన సేవలకుగాను 1997లో సేవా పథకం, 2009లో ఉత్తమ సేవా పతకం, 2016లో ఇండియన్ పోలీస్ మెడల్, 2016లో ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం, ఐదు లక్షల నగదు రివార్డు, 25 కమెండేషన్లు, 60 నగదు రివార్డులు, 50 జీఎస్‌సీలు, 10 ప్రశంసా పత్రాలను అందుకున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోలీసు మెడల్స్‌ను అందుకున్న ఈ ఇద్దరి అధికారులను పలువురు అభినందించారు.

● ఫైర్ ఆఫీసర్‌కు ఫైర్ సర్వీస్ మెడల్

కరీంనగర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి మల్లయ్య మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను అందుకున్నారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య 1987లో అగ్నిమాపక శాఖలో ఉద్యోగిగా చేరారు. అనంతరం 1990లో పదోన్నతి పొందారు. ఆయన 2012 నుంచి కరీంనగర్ ఫైర్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. అగ్ని ప్రమాదాల నియంత్రణ, ఆస్తులు, ప్రాణాల పరిరక్షణకు పాటు పడినందుకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనకు ఈ ప్రతిష్టాత్మక ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్‌ను 2015లో ప్రకటించారు. ఈ మెడల్‌ను మంగళవారం సీఎం కేసీఆర్ ఫైర్ ఆఫీసర్ మల్లయ్యకు అందజేశారు. ఫైర్ ఆఫీసర్ మల్లయ్య ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఫైర్ సర్వీస్ మెడల్ పొందడంపై అగ్నిమాపక అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం



బోనాలతో విన్యాసం చేస్తున్న భక్తులు



కోడెమొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

వేములవాడ : దక్షిణకాశీ వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మంగళవారం భక్తజన సంద్రంగా మారింది. శ్రావణమాసం సందర్భంగా నాలుగు రోజులుగా వరుస సెలవులు కలిసిరావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వేములవాడకు తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కోడెమొక్కులు, కుంకుమ పూజ, శ్రీస్వామివారి కల్యాణం, సత్యనారాయణ వ్రతం తదితర ఆర్జిత సేవలలో పాల్గొన్నారు. రద్దీ అధికంగా ఉండడంతో లఘు దర్శనం అమలు చేశారు. ఫలితంగా అభిషేకం, అన్నపూజలను సోమేశ్వరాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ ఈవో దూస రాజేశ్వర్ నేతృత్వంలో ఏఈవోలు ఉమారాణి, దేవేందర్, హరికిషన్, సూపరింటెండెంట్లు నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, పరిశీలకులు నర్సింహమూర్తి, రామయ్య శర్మ, విద్యాసాగర్, పీఆర్‌వో చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా మంగళవారం బద్దిపోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించే భక్తులతో క్రిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు.

'నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను సీజ్ చేయాలి'

కలెక్టరేట్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులను ఆర్‌టీఓ అధికారులు సీజ్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు.

మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని లెనిన్, సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో సోమవారం ప్రైవేటు స్కూల్‌లో చదువకుంటున్న విద్యాహసిని అదే పాఠశాల బస్సు కింద పడి మృతిచెందిందని, పాఠశాల యాజమాన్యం, డ్రైవర్, ఆర్‌టీఓ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఆర్‌టీఓ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడుస్తున్నా పట్టించుకోకుండా ఉండటం ద్వారానే ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ఆర్‌టీఏ అధికారులు చూసి చూడనట్లు పోవడం ద్వారా ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. వెంటనే ఆర్‌టీఏ అధికారులు ఫిట్‌నెస్‌లేని, క్లీనర్‌లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 10 లక్షలు పాఠశాల యాజ మాన్యం చెల్లించాలని డ్రైవర్‌పై క్రిమినల్ కేసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపెల్లి దిలీప్, కల్వల శ్రీనివాస్, బుద్ధిమాని రాజశేఖర్, రమేష్, రాకేష్, పల్లె శ్యాం, శ్రీకాంత్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లల జననం



ఒకే ప్రసవంలో జన్మినించిన శిశువులు

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళ ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మనిచ్చిన అరుదైన సంఘటన మంగళవారం మెట్‌పల్లిలో జరిగింది. మెదక్ జిల్లా మాసంపల్లి గ్రామానికి చెందిన సిల్వేరి శోభ - సాయిలు కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నివాసముంటోంది. గర్భిణి అయిన సిల్వేరి శోభకు ఉదయం వేళలో పురిటి నొప్పులు రావడంతో ప్రసవం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చారు. ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ అమరేశ్వర్ నేతృత్వంలో వైద్యులు పెంచలయ్య, మాధవి, సునీతలు వైద్యం అందించారు.

శోభ ఒకే ప్రసవంలో ముగ్గురు పండంటి ఆడపిల్లలకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు. పుట్టిన ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు కిలోన్నర బరువు ఉండి ఆరోగ్యకరంగా ఉన్నారని వైద్యులు అంటున్నారు. కాగా శోభకు ఇది రెండో కాన్పు. గత కాన్పులో ఓ మగ శిశువు జన్మించాడు. ప్రస్తుతం రెండో కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ముగ్గురు ఆడపిల్లలకు జన్మనివ్వడం సంతోషకరంగా ఉందని సిల్వేరి శోభ - సాయిలు దంపతులు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రిలో గడిచిన పక్షం రోజుల్లో 70 కాన్పులు అయ్యాయని, స్వాతంత్ర్య దినోత్సవం రోజున తొమ్మిది కాన్పులు జరిపామని ఆసుపత్రి సూపరిండెంట్ అమరేశ్వర్, వైద్యులు పెంచలయ్య, మాధవి, సునితలు తెలిపారు.

కాంగ్రెస్ సామూహిక నిరసన దీక్ష వాయిదా

కరీంనగర్ టౌన్: జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సిరిసిల్లలో చేపట్టనున్న సామూహిక నిరసన దీక్షను వాయిదా వేసినట్లు డీసీసీ అధ్యక్షులు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న మెగా టెక్స్‌టైల్ పార్క్ కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసినందున తిరిగి సిరిసిల్లలో యధావిధిగా ప్రభుత్వం మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తుందని ఆశిస్తూ ఈ దీక్షా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పార్టీశ్రేణులు ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

కొండగట్టులో పోటెత్తిన భక్తజనం

మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధానం మంగళవారం వేలాది భక్తజనంతో కిక్కిరిసింది. శ్రావణమాసం చివరి మంగళవారం, వరుస సెలవుల నేపథ్యంలో అంజన్న క్షేత్రం రద్దీగా మారింది. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే శ్రీస్వామివారి దర్శనానికి బారులు తీరారు. శ్రీస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోగా, మంగళవారం సుమారు 30వేల వరకు భక్తులు అంజన్నను దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. వందలాది వాహనాలతో కొండపైన గల వై జంక్షన్ వద్ద ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ఉదయం 9గంటలకు ప్రారంభించాల్సిన వాహన పూజలు 10:30 వరకు ప్రారంభించకపోవడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు లడ్డూల కౌంటర్ ఏర్పాటు చేయకపోవడం, తాగునీరు లేక భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రముఖుల దర్శనాలను నియంత్రించారు. ఈవో అమరేందర్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, సునీల్ పర్యవేక్షించారు.



ఆలయం ఎదుట ఉన్న భక్తులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'కార్మికులను నష్టపరిచేలా అధికారుల తీరు'

యైటింక్లయిన్‌కాలనీ:ప్లేడేల విషయంలో కార్మికులకు నష్ట పరిచేలా వ్యవహరించిన అధికారుల తీరును ఖండిస్తున్నట్టు ఏఐటీయూసీ నాయకులు ప్రకాష్, అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం వర్షాలు పడతాయని ముందస్తుగా అధికారులు ఆర్జీ-1,2,3 ఏరియాల్లో ప్లేడేలను ఇవ్వకుండా అధికారులు అటు ఉత్పత్తి పరంగా సంస్థను, ఆర్థికంగా కార్మికులను నష్టపరిచారని నాయకులు పేర్కొన్నారు. ప్లేడే ఇవ్వని కారణంగా ఓపెన్‌కాస్టులలో యంత్రాలు ఐడిల్ గా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా








గోదావరిఖనిలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య. ఎస్‌సీఎంఎల్‌యూ నాయకులు, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎన్‌టీయూసీ నాయకుడు రాజలింగం, జెండావందనం చేస్తున్న హెచ్‌ఎంఎస్ నాయకులు

గోదావరిఖని : కోల్‌బెల్ట్‌లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రామగుండం రీజియన్‌లోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, కార్మిక సంఘాల కార్యాయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆర్‌జీ-1లోని జీడీకే1,2, 2ఏ, 5, 11 ఇంక్లైన్, మేడిపల్లి ఓసీపీల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు ఆరెళిల పోచయ్య మువ్వన్నెల పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనీల్, మండ రమేష్, రామస్వామి, యాదవరెడ్డి, మొగిలి, లక్ష్మణ్, అంతయ్య, రాజేష్, చంద్రయ్య, జంగ కనకయ్య, రమేష్, ఉప్పలయ్య, సంపత్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో ఆర్‌జీ-1 జీడీకే5వ గని, ఎస్‌అండ్‌పీసీ కేంద్ర కార్యాలయంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు యాదగిరి సత్తయ్య, బాలయ్య, రామస్వామి పాల్గొన్నారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎం. నారాయణ, ఏఐటీయూసీ అధ్యక్షుడు వై,గట్టయ్య్వ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ, దాని అనుబంధ సంఘాల నాయకులు మడ్డి ఎల్లయ్య, గోసిక మోహన్, మల్లయ్య, మోహన్, మల్లయ్య, ఓదమ్మ, అశోక్, టీ రమేష్‌కుమార్, కనకయ్య రామస్వామి, సూర్య, సుధీర్ పాల్గొన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నాయిని మల్లేష్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ కృష్ణమూర్తి, పుట్ట రమేష్, రామస్వామి, ప్రభాకర్, రవీందర్, కనుకయ్య, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్, రఘు, మల్లేష్,రాజయ్య, రాయమల్లు, నర్సయ్య పాల్గొన్నారు. సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌జీ-1 జీడీకే 1, 2, 2ఏ, 5,11 ఇంక్లైన్, మేడిపల్లి ఓసీపీ, ఏరియా వర్క్‌షాప్ యూనియన్ కార్యాలయాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో నాయకులు బడికెల రాజలింగం, గుమ్మడి కుమారస్వామి, ధర్మపురి, రాజేందర్, ఏ శ్రీనివాస్, జీ కృష్ణ, వెంటకేశ్వర్లు, బూర్ల జగన్, గట్టు చంద్రయ్య సదానందం, బర్ల మనోహర్ జెండా విష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, లక్ష్మీనారాయణ, సదానందం, ఆంజనేయులు, పద్మారావు, అల్లావుద్దీన్, సాగర్, గంగాధర్, సత్యనారాయణ, సమ్మయ్య పాల్గొన్నారు. స్థానిక గాంధీనగర్‌లోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి సత్యనారాయణ, కార్యదర్శి బైరం శంకర్ జాతాయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక జీఎం కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యదర్శి ఎన్.రాజయ్య జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమయ్య, దుర్గయ్య, రత్నం, రాజలింగం, రాజబాబు, ఆరికిల్ల బాబు పాల్గొన్నారు. స్థానిక సూపర్‌బజార్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌బజార్ డీఎం ప్రకాశ్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సమష్టి కృషితోనే లక్ష్యాల సాధన..

మంథని(రామగిరి) : సమష్టి కృషితోనే నిర్దేశిత లక్ష్యాలను సాధించుకోగలుతామని ఆర్జీ-3, ఏపిఏ జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి అన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకోని జీఎం కార్యాలయంతో పాటు సెంట్రల్ ఫంక్షన్ హాల్, స్థానిక కమ్యూనిటీ హాల్‌లో వేర్వేరుగా నిర్వహించిన వేడుకల్లో వారు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యలను సాధించడంలో దేశాభివృద్ధి దాగి ఉందన్నారు. ప్రతీ ఒక్కరు అందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఉత్తమ కార్మికులను, ఉత్తమ అధికారులను ఘనంగా సత్కరించారు. స్వచ్ఛభారత్, సింగరేణి హరితహారంలో భాగంగామొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఎస్‌అండ్‌పీసీ సిబ్బందికి పది వేల నగదు పురస్కారాలను అందజేశారు. ఎస్‌వోటూ జీఎం పి.శ్రీనివాస్, ఏజీఎం టివి రావు, అధికారులు రఘుకుమార్, నాగేశ్వర్ రావు, లక్ష్మిపతిగౌడ్, శ్రీనివాస్, ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు రఘువీరారెడ్డి పాల్గొన్నారు.

ఉత్పత్తితో పాటు సంక్షేమానికి పెద్దపీఠ

సింగరేణి యాజమాన్యం కేవలం బొగ్గు ఉత్పత్తే కాకుండా కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రామగుండం రీజియన్ జీఎం(క్వాలిటీ) రవిసుధాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌జీ-1 కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌అండ్ పీసీ, స్కౌట్స్ అండ్‌గైడ్స్, వివిధ పాఠశాలల విద్యార్థులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రవిసుధాకర్‌రావు మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరం వందశాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని ఇదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరంలో 46.63లక్షల టన్నుల ఉత్పత్తి సాధించడంతో పాటు 46.84లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్టు పేర్కొన్నారు. 700మంది ఉద్యోగులకు పదోన్నతుల కల్పించామని, రూ.2కోట్ల సీఎస్ఆర్ నిధులతో జనగామ చెరువు పూడిక తీశామని, సామాజిక బాధ్యతగా ప్రభావిత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామన్నారు. హరితహారంలో భాగంగా రెండు లక్షల మొక్కలు నాటామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సవాళ్లు ముందున్నాయని, అధికారులు, నాయకులు, కార్మికులు ఐక్యంగా ఈ సవాళ్లను ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులను శాలువాలు కల్పి సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జీఎం కాలనీ, తదితర ప్రాంతాల్లో అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమాల్లో టీబీజీకేఎస్ కోశాధికారి వై.సారంగపాణి, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, డీజీఎం(పర్సనల్) హనుమంతరావు, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు పొనగోటి శ్రీనివాస్, ఏజెంట్లు బీ సాంబయ్య, మనోహర్, పీఎం మంచాల శ్రీనివాస్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఆరెల్లి పోశం, యాదగిరి సత్తయ్య, గండ్ర దామోదర్‌రావు, సత్యనారాయణ, షబ్బీర్ అహ్మద్, ఖయ్యూం, డీజీఎంలు, గనుల మేనేర్లు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములమవేదాం..

యైటింక్లయిన్‌కాలనీ: బొగ్గు ఉత్పత్తిని పెంచి జాతి అభివృద్ధికి పునరంకితం కావాలని ఆర్జీ-2 జీఎం విజయబాబు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ అనంతరం ఎస్‌అండ్‌పీసీ, ఎన్‌సీసీ సిబ్బంది గౌరవవందనాన్ని స్వీకరించిన అనంతరం జీఎం మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరం కార్మికుల శ్రమతో ఓసీపీ-3, ఆర్జీ-2 ఏరియా పనితీరు గణనీయంగా మెరుగుపడినట్టు జీఎం తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆర్జీ-2 ఏరియా ముందంజలో ఉన్నదని, డివిజన్‌కు కేటాయించిన 5లక్షల మొక్కల్లో 2.5లక్షల మొక్కలు నాటినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఏరియాలో ఎంపిక చేసిన ఏడు గురు కార్మికులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి భావాన్ని నింపాయి. వేడుకల్లో సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, సేవాసమితి అధ్యక్షురాలు సుచిత్రారాణి విజయబాబు, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల ఉపాధ్యక్షులు ఐలిశ్రీనివాస్, దశరథంగౌడ్ పాల్గొన్నారు.

71వ స్వాతంత్ర్య వేడుకలు ఆర్జీ-2లో ఘనంగా జరిగాయి. జీఎం కార్యాలయంలో జీఎం విజయబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా 7ఎ ల్ఈపీ, వకీల్‌పల్లె, ఓసీపీ-3, ఏరియా వర్క్‌షాప్, స్టోర్స్, సివిల్‌డిపార్ట్‌మెంట్‌లలో సంబంధిత అధికారులు జాతీయ జండాలను ఎగురవేశారు. ఆయా విభాగాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.





ఆర్జీ-2లో జాతీయజండాకు వందనం చేస్తున్న జీఎం, నాయకులు, ఆర్జీ-3లోఉత్తమ అధికారి సన్మానిస్తున్న జీఎం రాజేందర్‌రెడ్డి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



ఎంపీ కవిత, తదితరులు





గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

అంబరాన్నంటిన సంబరాలు


సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి




జిల్లా కేంద్రంలో ఆకట్టుకున్న ఎన్టీపీసీ శకటం


పెద్దపల్లిలో జెండా ఎగురవేస్తున్న విజయరమణారావు


గోదావరిఖని ఎన్‌టీపీసీలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడుతున్న ఈడీ దూబే


జెండా ఎగుర వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు లింగయ్య


నృత్యం చేస్తున్న విద్యార్థులు


రామగుండంలో జెండా ఎగురవేస్తున్న మేయర్ లక్ష్మీనారాయణ


ట్రాక్టర్ నడుపుతున్న విప్ సుధాకర్‌రెడ్డి




జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి




భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలి లోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్ లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన.



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరి సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్ల సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్


1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను మధులో ఉన్నా కానీ మత్తులో లేను ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!


మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా?: వడువు
జంతర్‌మంతర్: 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్: 1. SOUP 2. LOUD 3. BOOK

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇన్సోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కొంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

MULTIPLEX KVK 10.45,1.45,4.45,10.30

ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS	9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR CINEMAS INORBIT MALL	10.30,1.35,4.20,7.05,10.10
PVR CINEMAS RK COMPLEX	బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CINEMAS CENTRAL MALL	10.55,2.00,4.25,7.15,10.25
PVR CINEMAS FROUM MALL	10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK	10.05,1.10,4.10,7.15,10.20
INOX	- 9.50,12.50,4.20,7.20,10.20
BK Cinemas AMEERPET	- 10.30,4.30,7.40,10.30
BK Cinemas SHAMEERPET	శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI	- 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR	- 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN GPR MULTIPLEX KUKATPALLY	10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR	10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA	10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL	10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet	10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ	- దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
HVK MULTIPLEX L.B.NAGAR	10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS	10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN	10.35,1.25,4.20,7.20,10.20
SVC CINEMAS	కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS	9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

HVK MULTIPLEX 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

- వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR **శివశక్తి** - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR **హైటెక్** - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV **సినీస్క్వేర్** - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి

సాయిపూజ - సూరారం

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

రజకులపై అడుగడుగునా అణిచివేతలు

● చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి



ఓదెల: నాటి నుంచి నేటి వరకు రజకులకు స్వేచ్ఛ లేకుండా పాలకుల అణచివేతలకు గురువుతున్నామని చాకలి ఎస్సీ సాధన సమితి కొత్తకొండ్ల శ్రీలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం శ్రీలక్ష్మి పాదయాత్ర నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించిన అనంతరం కూడలిలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల మంది రజక జనాభా ఉంటే అందులో 3 శాతం మాత్రమే ఉద్యోగులున్నారన్నారు. ఇందులో స్వీపర్లు, అటెండర్లు మాత్రమే రజకులని తెలిపారు. ఏ రాష్ట్రంలో కూడా చాకలి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎంపీలు మచ్చుకైన లేరని, రాజకీయ, విద్యాపరంగ చాకలి కులస్తులను దూరం చేస్తూ, గ్రామంలోనే వెట్టిచాకిరికి పరిమితం చేస్తున్నారని తెలిపారు. గీతకార్మికులకు వర్తించినట్లు తమకు కూడా రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ 22 ప్రకారం మా భూములు మాకే కేటాయించాలని, ఈ నెల 25 నుంచి అసెంబ్లీ సమావేశాల్లో రజకులను ఎస్సీ జాబితాల్లో చేర్పించేందుకు తీర్మానించాలని కోరారు. జూన్ 2న భద్రాదిలో పాదయాత్రను ప్రారంభించి నవంబర్ మొదటి వారంలో ముగుస్తుందని, అనంతరం హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఇప్పటివరకు 1610 కిలోమీటర్ల పాదయాత్రను నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం శ్రీలక్ష్మిని సర్పంచ్ మహేందర్ సన్మానించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ముదిగొండ వెంకటప్పయ్య, రాయల శ్రీనివాస్, కొండాల్, వెలిజాల శ్రీనివాస్, నస్పూరి రామస్వామి, మేడిచెలిమెల చంద్రయ్య, రామడుగు వెంకటేష్, రామడుగు కృష్ణ, శేఖర్, ఓదెలు, సమ్మయ్య, మడకకొమురయ్య, లలిత, విజయయ, లక్ష్మి, కనుకమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు అందుకున్న ఈఈ

ధర్మారం: కాళేశ్వరం ప్రాజెక్ట్ 6, 7, 8 ప్యాకేజీ ఈఈ నూనే శ్రీధర్ మంగళవారం కరీంనగర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. అండర్ టన్నెల్ పనులు వేగవంతానికి కృషి చేస్తున్న శ్రీధర్ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఉత్తమ సేవల అవార్డుతో పాటు ప్రశంసపత్రం అందించారు.

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 | 3 18 5 1 20 15 18
P A R T N E R | C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 -4 | -1 +1 -2 +1 -3 +1 -4
O B P U K F N | B S C B Q P N
15 2 16 21 11 6 14 | 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 | 6 4 2 1 3 5
C O U S I N | N S O C U I
1 2 3 4 5 6 | 6 4 2 1 3 5
R E A S O N | N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 | 12 1 21 7 8
S M I L E | L A U G H
+1 +2 +3 +4 +5 | +1 +2 +3 +4 +5
T O L P J | M C X K M
20 15 12 16 10 | 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 | 2 9 7
I C E | B I G
-1 -2 -3 | -1 -2 -3
H A B | A G D
8 1 2 | 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 | 3 8 1 9 18
T A B L E | C H A I R
+1 +3 +5 +7+9 | +1 +3 +5 +7+9
U D G S N | D K F P A
21 4 7 19 14 | 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60 I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96 L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 56
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూర్యెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 203
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం



కొమ్ము సుందర్‌రాజు

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతం లోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB


యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

ఉత్తమ సేవలకు ప్రశంసలు



శాసనమండలి చీఫ్‌విప్ సుధాకర్‌రెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న అశోక్‌కుమార్



పి.రాజన్న, ఆర్ తిరుమల్ ప్రసాద్, ఎం బాల్‌దాస్, పి తిరుపతిరావు, డి లక్ష్మినారాయణ, కె రవీందర్, ఏ పద్మావతి, కె వెంకటేశ్వర్‌రావు



ఎ మల్లేశం, వి సుదర్శన్, జె అనుపమరావు, ఎస్ నాగార్జున, బీమ మల్లేశం, బి ప్రకాష్, జె సురేందర్, కె రమేష్



ఆర్ ప్రవీణ్‌కుమార్, ఆర్ శ్రీనివాస్, షఫీ అహ్మద్, ఎం ఆకాష్‌వర్మ, జే తిరుపతి, ఎం రాంచందర్, టి రత్నాబాయి, ఎండి షరీఫ్, ఎస్ లక్ష్మన్, డి లక్ష్మన్, యు ఉపేందర్‌రావు, జగదీష్



ఎ విజయ్‌కుమార్, జి శ్రీవాణి, కె చంద్రయ్య, వి మడయ్య, యు తిరుపతి, జి స్వప్న, కె ఉపేందర్‌రెడ్డి, జె సమ్మిరెడ్డి, టి రామకృష్ణా, పి నర్సింగరావు, ఎ అనంతరెడ్డి, సిహెచ్ రవీంద్రచారి



సిహెచ్ సువర్ణ, బి మహేష్, ఎన్ శ్రీకర్, ఎండి షౌకత్‌అలీ, ఎన్ రాఘవేంద్రరావు, సిహెచ్ నర్సయ్య, కళ్యాణి, బి ఉమ, జి రూప, జి సంపత్, ఎం అనిల్‌కుమార్, కె గట్టయ్య



రవికుమార్, ఎన్ భిక్షపతి, కృపాబాయి, ఏ శంకరయ్య, మూల విజయారెడ్డి, జి.పెద్దులు, సిహెచ్ రమేష్, ఎస్ రాధకృష్ణ, మహ్మద్ అలీం



బాలరాజు, హరికృష్ణ, బి రజని, ఎ ఉర్మిళ, సుస్మిత, సి రాములు, జి రవీందర్, మానస, ఎన్ రాఘవాచారి

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పెద్దపల్లి కల్చరల్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు దేశభక్తి సందేశ గీతాలపై చేసిన నృత్యాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ప్రదర్శనలు జరుగుతున్నంతసేపు ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంతో తిలకించారు. అనంతరం శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు బాలసాని సమ్మయ్య, కుసుంబా శేషగిరావు, మైకల లక్ష్మయ్య, కాచే కమాదేవిలను సన్మానించారు. అలాగే పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేశారు. పలు కళాశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.



కేజీబీవీ ముత్తారం మండల విద్యార్థులు



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారుల నృత్యాలు



సెంట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు



సాంస్కృతిక సారథి కళాకారుల నృత్యాలు